సాక్షి 24|7

గుంటూరు

శుక్రవారం 5-1-2018



ఎందుకోసం?

- మహిషాసురమర్దనీదేవికి పూజలు ఎందుకు?
- మరుసటి రోజు రాజరాజేశ్వరీదేవి అలంకారానికి యత్నాలు
- గతంలో జరిగిన అనేక పూజలపైనా అనుమనాలు
- ఎవరి ప్రయోజనం కోసం చేయించారనే ప్రశ్న
- కొన్ని పూజల్లో భక్తుల భాగస్వామ్యం నిల్
- ముదురుతున్న దుర్గగుడిలో తాంత్రిక పూజల వివాదం

16లో

పేనుకు పెత్తనం



చేబ్రోలు మండలం శ్రీరంపురంలో రుణపత్రాలను అందజేస్తున్న సర్పంచ్ భర్త, ఎంపీడీవో

ఏడాది క్రితం తీసుకున్న అర్జీకి బదులు చెబుతారని ఆశగా వచ్చిన ప్రజలకు జన్మభూమి సభల్లో చుక్కలు చూపిస్తున్నారు. ప్రభుత్వ పథకాల గురించి పాలకులు, అధికారులకు మాత్రమే తెలుస్తుంది. కానీ జన్మభూమి వేదికలపై ఏ పదవీలేని టీడీపీ నేతలు, పదవులున్న మహిళల భర్తలు హల్‌చల్ చేస్తున్నారు. వీరికి ఏ అర్జీకి ఏమి సమాధానం చెప్పాలో తెలియదు. కేవలం ప్రభుత్వానికి భజన చేయడం తప్ప. ఇదేమని ప్రశ్నిస్తే పోలీసుల బెదిరింపులతో సమాధానం చెప్పిస్తున్నారు. గురువారం జిల్లాలో జరిగిన ఎక్కువ శాతం జన్మభూమి సభల్లో ఇదే తంతు కొనసాగింది.

8లో

కిడ్నీ చిట్టా

అక్రమాల పుట్ట



పేదల డొక్కలపై ఆకలి కేకలను ఆసరాగా చేసుకుని వక్రమార్గంలో కిడ్నీ వ్యాపారానికి ఒకరు తెరతీస్తే.. నరసరావుపేట రెవెన్యూ అధికారులు మామూళ్ల కక్కుర్తితో అక్రమాల తంతుకు వంత పాడారు. కాసుల మత్తులో కాగితాల్లో ఏముందో కూడా చూడకుండా సంతకాలు చేసేశారు. ప్రజల వివరాల గుట్టు రట్టు చేసే ఆధార్ కార్డు విషయంలోనూ గుట్టుచప్పుడు కాకుండా గుడ్డిగా నిబంధనలకు తూట్లు పొడిచారు. పేరొకరిది..ఫొటో ఒకరిది అయినా చేయి తడిచింది చాలు ఇక అంతా ఆల్ రైట్ అంటూ సర్టిఫికెట్ ఇచ్చేశారు. ఇంకేముంది దళారీ ఈ సర్టిఫికెట్లే ఆయుధంగా జోడించి పోలీసుల గ్రీన్ సిగ్నల్‌కు దరఖాస్తు చేశాడు. ఇదే సమయంలో రెవెన్యూ వాటాల్లో వచ్చిన తేడాలు.. పోలీసుల విచారణలో వాస్తవాలు బయటపడడంతో కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయ్యింది.

- రోగి బంధువునంటూ కిడ్నీ దానానికి నకిలీ దరఖాస్తు
- కాసుల కక్కుర్తితో అనుమతులిచ్చిన రెవెన్యూ అధికారులు
- పోలీసుల విచారణలోనూ నిగ్గు తేలిన నిజం
- రెండు నెలల క్రితమే గుర్తించిన అధికారులు
- తాజాగా రెవెన్యూ అధికారుల వాటాల్లో తేడాలు రావడంతో బట్టబయలు

18లో

వాక్ ఫర్ బుక్



పుస్తకప్రియుల పాదయాత్ర గురువారం విజయవాడ నగరంలో జరిగింది. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభమైన యాత్ర స్వరాజ్యమైదానం వరకూ సాగింది. తెలుగు భాషాభిమాని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సీనియర్ సంపాదకుడు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, యాత్ర ముందు సాగిన కళా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

8లో

జీవామృతంతో భూమి సారవంతం



- రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలి
- జీవామృతం, బీజామృతం, ఆచ్ఛాదన, నీటి యాజమాన్యంతో లాభాలు
- ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్

13లో

పాపం పసివాళ్లు



- కృష్ణా, గుంటూరు జిల్లాల్లో చిన్నారులకు వ్యాధులు
- లక్ష మందిలో వెయ్యిమందికి పుట్టుకతోనే లోపాలు
- వైద్య, ఆరోగ్య శాఖ సర్వేలో నిజాలు

16లో

అధికారుల తీరుపై ప్రజాగ్రహం

- జన్మభూమి సభను బహిష్కరించిన సత్తెనపల్లి కౌన్సిలర్
- నాగులవరం ఎంపీటీసీపై ఎస్సై దురుసు ప్రవర్తన
- ఆహ్వానం పంపకపోవడంపై అధికారులను నిలదీసిన పెదపూడి ఎంపీటీసీ
- మహిళా ప్రజాప్రతినిధుల స్థానంలో సభావేదికపై కూర్చున్న భర్తలు
- రోడ్ల అధ్వానంగా ఉండటంపై అధికారులను నిలదీసిన గ్రామస్తులు


మాచర్ల జన్మభూమి సభలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చలమారెడ్డిని నిలదీస్తున్న ప్రజలు

సాక్షి, గుంటూరు

జిల్లాలో జరుగుతున్న జన్మభూమి మాఊరు సభల్లో అధికారులు, అధికారపార్టీ నేతలకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో జన్మభూమి సభల వద్ద భారీగా పోలీసులను మోహరించి సమస్యలు ప్రస్తావించకుండా భయాందోళనకు గురి చేస్తున్నారు. సమస్యలపై అధికారులను నిలదీస్తే పోలీసులు సభ నుంచి వారిని బయటకు నెట్టేస్తున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటేందుకు జన్మభూమి కార్యక్రమాల నిర్వహిస్తున్నామని గొప్పలు చెబుతున్న అధికార పార్టీ నేతలు ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి తట్టుకోలేక వారిపై దూషణలకు దిగుతున్నారు. ప్రజాప్రతినిధులకు మాత్రమే వేదికపై స్థానం కల్పించాల్సిన అధికారులు గ్రామస్థాయి టీడీపీ నేతలను సైతం వేదికపై కూర్చోబెట్టి జన్మభూమి సభలను టీడీపీ సమావేశాలుగా మార్చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులకు సైతం సరైన గౌరవం ఇవ్వకుండా ప్రొటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు. జిల్లాలో జన్మభూమి సభల్లో జరిగిన కొన్ని సంఘటనలు, వివరాలు ఇలా ఉన్నాయి...

మాచర్ల మండల నాగులవరంలో

అర్హులకు రేషన్ కార్డులు, ఇళ్లు, పింఛన్లు ఇవ్వడం లేదంటూ మాచర్ల మండలం నాగులవరం జన్మభూమి సభలో ఎంపీటీసీ బద్దెల శ్రీను ప్రశ్నించారు. దీంతో ఆగ్రహం చెందిన విజయపురిసౌత్ ఎస్సై ఎం.వాసు వేదికపైకి వెళ్లి విలేకరులకు ఫొటోలకు ఫోజులు ఇచ్చి ప్రశ్నిస్తే మీ సమస్యలు వారు తీరుస్తారా అంటూ దురుసుగా ప్రవర్తించారు. దీనిపై బద్దెల శ్రీను తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలోజరిగిన జన్మభూమి సభలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమారెడ్డిని ప్రజలు నిలదీశారు.

సత్తెనపల్లి మూడో వార్డులో

జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలకు ఎలాంటి మేలు చేయకపోగా టీడీపీ సమావేశాలుగా మారుస్తున్నారంటూ సత్తెనపల్లి పట్టణంలోని మూడో వార్డు కౌన్సిలర్ గూడా సాయిలీల జన్మభూమి సభకు హాజరు కాకుండా బహిష్కరించారు.

అమర్తలూరు మండలం పెదపూడిలో

అమర్తలూరు మండలం పెదపూడి ఎంపీటీసీ ఆనంద్‌కు జన్మభూమి సభకు ఆహ్వానం పంపకపోవడంపై సభలో ఆయన అధికారులను నిలదీశారు.

రెంటపాళ్ళలో

సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళలో నిర్వహించిన జన్మభూమి సభలో వరదల్లో పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇంత వరకు ఇవ్వలేదని రైతులు అధికారులను నిలదీశారు.

చేబ్రోలు మండలం శ్రీరంగపురంలో

చేబ్రోలు మండలం శ్రీరంగపురంలో సర్పంచ్ కొడాలి విజయలక్ష్మి స్థానంలో ఆమె భర్త మురళి సభావేదికపై కూర్చొని అధికార దర్పం ప్రదర్శించారు.

తాడికొండ మండలం ముక్కమలలో

తాడికొండ మండలం ముక్కమలకు వచ్చే రోడ్డు అధ్వానంగా ఉండటంపై ఆగ్రామస్తులు అధికారుల ఎదుట తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ నిలదీశారు.

పెదకూరపాడులో

పెదకూరపాడు గ్రామ కార్యదర్శి మరణ ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి, పెదమక్కెన మధ్య రోడ్డు అధ్వాన్నంగా మారిందని అధికారులు, అధికారపార్టీ నేతలు పట్టించుకునే దాఖలాలు లేవంటూ గుడిపూడి -2 ఎంపీటీసీ కాశిమల ఓబయ్య అధికారులను నిలదీశారు.

పిడుగురాళ్ళ మండలం చిన అగ్రహారంలో

పిడుగురాళ్ళ మండలం చిన అగ్రహారం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో గత జన్మభూమిలో పెట్టిన వారికే పింఛన్లు రాలేదని, మళ్లీ దరఖాస్తులు కోరడం ఏమిటంటూ వైఎస్సార్‌సీపీ మండల పరిషత్ ఫ్లోర్ లీడర్ చిన ఆంజనేయరెడ్డి ప్రశ్నించడంతో టీడీపీ మండల కన్వీనర్ సాంబశివరావు కలుగజేసుకుని ఆయనపై గొడవకు దిగారు.

వినుకొండలో

వినుకొండ పట్టణంలో జరిగిన జన్మభూమి సభకు అధికారులు తప్ప ప్రజలు హాజరుకాలేదు. దీంతో నిర్వాహకులు ఆందోళన చెంది సమీపంలో పాఠశాల నుంచి విద్యార్థులను తరలించారు. తాడేపల్లి పట్టణంలోని వార్డులో జరిగిన జన్మభూమి సభ ప్రజలు లేక వెలవెల పోయింది. దీంతో నిర్వాహకులు ఆందోళన చెందారు.


వినుకొండ పట్టణంలోని జరిగిన జన్మభూమి సభలకు విద్యార్థులను తరలించిన దృశ్యం


రెంటపాళ్ల సభలో అధికారులను నిలదీస్తున్న వార్డు ప్రజలు

తూతూమంత్రంగా జన్మభూమి

- ఖాళీ కుర్చీలను విద్యార్థులతో నింపిన వైనం
- ఆలస్యంగా వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు


ఖాళీ కుర్చీలలో విద్యార్థులను నింపి ఉపన్యాసం ఇస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మంగళగిరి రూరల్ : మంగళగిరి పట్టణంలో ఐదో విడత జన్మభూమి మా ఊరు గ్రామసభలు గురువారం పలు వార్డులలో తూతూ మంత్రంగా సాగాయి. నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా సభలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి ప్రాతినిధ్యం వహిస్తున్న 8వ వార్డులో మధ్యాహ్నం 12 గంటల వరకు జనం హాజరు కాలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఖాళీ కుర్చీలు స్వాగతం పలికాయి. సిబ్బంది హడావిడిగా సమీపంలోని పాఠశాల నుంచి విద్యార్థులను తెచ్చి ఖాళీ కుర్చీలను నింపే ప్రయత్నం చేశారు. గత జన్మభూమిలో తాము పెట్టుకున్న అర్జీలను ఇంత వరకు పరిష్కరించలేదని, ఇక ఈ గ్రామసభలకు వచ్చి ప్రయోజనం ఏంటని వార్డు ప్రజలు పేర్కొన్నారు. 9,10,11 వార్డులలో కూడా పరిస్థితి ఇలానే ఉంది. మధ్యాహ్నం నుంచి 9వ వార్డులో జరిగే జన్మభూమి సభకు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వస్తారనే సమాచారంతో అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమై మిగిలిన వార్డులలో వచ్చిన జనాలను విస్మరించారు. అక్కడికి వచ్చిన ప్రజలు అర్జీ కాగితాలతో ఎదురుచూసి నిలబడలేక వెళ్లిపోయారు.

జన్మభూమి సభా వేదికపై సర్పంచ్ భర్త

చేబ్రోలు : జన్మభూమి గ్రామ సభలో ప్రజాప్రతినిధులతో కాకుండా టీడీపీ నాయకులతో కలిసి అధికారులు లబ్ధిదారులకు చెక్కులు, పరికరాలను అందజేయటం విమర్శలకు కారణమైంది. మండల పరిధిలోని శ్రీరంగపురంలో జన్మభూమి గ్రామ సభ స్థానిక మోహనరంగనాయకస్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించారు. ఎంపీడీవో బి.శివన్నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాన్ని ముందుగానే పూర్తి చేశారు. సర్పంచ్ కొడాలి విజయలక్ష్మి సమావేశానికి హాజరుకాలేదు. ఎంపీడీవో బి.శివన్నారాయణ, ఏపీవో సుబాషిణితో కలిసి సర్పంచ్ భర్త కొడాలి మురళి డ్వాక్రా మహిళలకు రుణాలకు,నగదు ధ్రువీకరణ పత్రాలు, ఉపాధిహామీ కూలీలకు పలుగులను అందజేశారు. జన్మభూమి గ్రామ సభలను టీడీపీ కార్యక్రమంగా నిర్వహిస్తున్నారని విమర్శించారు.


తాడేపల్లి పట్టణంలో వెలవెలబోతున్న జన్మభూమి సభ

కాపులను బీసీల్లో చేర్చే వరకు..మేము నిద్రపోం..సీఎంని నిద్రపోనివ్వం

- సంక్రాంతి కానుకగా కోరాం
- మార్చిలోగా ఇస్తామని చెప్పారు
- లేకపోతే...ఇప్పటికే రోడ్డుపై ఉన్నాం..మళ్లీ రోడ్డెక్కుతాం
- కాపు ఉద్యమ నేత ముద్రగడ


మీడియాతో మాట్లాడుతున్న కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం, పక్కన కిలారి రోశయ్య

పట్నంబజారు(గుంటూరు): కాపు జాతిని బీసీల్లో చేరుస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేని పక్షంలో కాపు జాతి నిద్రపోదని..చంద్రబాబుని కూడా నిద్రపోనివ్వమని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం స్పష్టం చేశారు. గుంటూరులో శ్రీ కృష్ణదేవరాయ సంఘం నాయకులు కిలారి పాండురంగారావు ఇటీవల మరణించిన నేపథ్యంలో గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వచ్చిన ముద్రగడ మీడియాతో మాట్లాడారు. ముందుగా పాండురంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారి రోశయ్యను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ మార్చిలోగా చట్టబద్ధత కల్పించి జీవో జారీ చేయాలని గతంలో కోరామని, అలా చేయనిపక్షంలో తాము ఏప్రిల్‌లో మరోసారి రోడ్డుపైకి వచ్చేందుకు ఏ మాత్రం వెనుకాడమన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కుల ధ్రువపత్రంలో బీసీ అని రాసినప్పుడే కాపులకు పూర్తి విజయం సాధించినట్టు అవుతుందన్నారు. అప్పుడే తమ జాతికి పండుగ అని అన్నారు. సంక్రాంతికి కానుకగా కాపులను బీసీలోకి చేరుస్తూ బిల్లు జారీ చేయాలని సీఎంను కోరామన్నారు. బిల్లు ప్రవేశపెట్టడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే ఉద్యమం తప్పదన్నారు.

త్వరలో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): తన సేవల ద్వారా వినియోగదారులను ఆకట్టుకుంటున్న ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ప్రతిష్టాత్మకమైన బెస్ట్ వైఫై సర్వీస్ ప్రొవైడర్, లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు సొంతం చేసుకుందని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఏ పూర్ణచంద్రరావు తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు మార్చి నుంచి 4జీ సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. విజయవాడ బీఎస్ఎన్ఎల్ భవన్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లకన్నా తక్కువ ధరలకే తాము సేవలందిస్తూ పురోగతి సాధిస్తున్నామన్నారు.

సాక్షి పండుగ సంబరాలు
11వ రోజు డ్రా విజేతలు
వేదిక : విజయ్ డిజిటల్, ఇన్నర్ రింగ్‌రోడ్, గుంటూరు

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	066335	సి.హెచ్. తేజశ్విని	విజయ్ డిజిటల్
మొదటి కన్సులేషన్	056855	కె. గోపి	విజయ్ డిజిటల్
రెండవ కన్సులేషన్	042124	ఏ.వెంకటేశ్వర్లు	సూర్య సెమ్
మూడవ కన్సులేషన్	058117	యు. వీరయ్య	విజయ్ డిజిటల్
నాల్గొవ కన్సులేషన్	066540	యస్.కిషోర్	విజయ్ డిజిటల్
ఐదవ కన్సులేషన్	066442	కె. రమేష్	విజయ్ డిజిటల్

సాక్షి పండుగ సంబరాలు
12వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక : సరిపూడి SUZUKI గుంటూరు A.C. కాలేజ్ కాంపౌండ్ గుంటూరు


గమనిక : విజయ్ డిజిటల్, విజేత సూపర్ మార్కెట్, ఆప్షన్స్ మొబైల్ షోరూమ్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రచురించిన షోరూమ్స్‌లో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి.

సాక్షి పండుగ సంబరాల ప్రకటనల కొరకు సంప్రదించండి.
సెల్ : 9912220746
9912220356

సాక్షి
4 గుంటూరు | శుక్రవారం | జనవరి | 5 | 2018

మన బాపట్ల

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196



సంత..

మండలంలోని చందోలు సెంటర్‌లో శుక్ర వారం తెల్లవారు జామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎండు చేపల సంత జరుగుతుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూరగాయల సంత జరుగుతుంది. ఈ సంతలో అన్ని రకాల ఎండు చేపలు, తాజా కూరగాయలు లభిస్తాయి.

కరెంటు బిల్లులు..

మండలంలోని గోకరాజు నల్లిబోయినవారిపాలెం గ్రామంలో శుక్రవారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంటు బిల్లులు చెల్లించవచ్చని సూచించారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి

పిట్టలవానిపాలెం: మండలంలోని రెండు గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మాఊరు ఐదో విడత కార్యక్రమం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో గణేష్‌బాబు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోతనకట్టవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, పిట్టువారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

కర్లపాలెం: మండలంలోని పేరలి గ్రామంలో ఎంపీడీవో శరత్‌బాబు ఆధ్వర్యంలో బోలాయపాలెం గ్రామంలో తహశీల్దార్ ఎన్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జన్మభూమి మాఊరు గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో శరత్‌బాబు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం 9.30లకు ప్రారంభమయ్యే గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకుంటారని ఆయన చెప్పారు.

వెండితెర తెలుగు/హిందీ

బాపట్ల	
ఒక్క క్షణం	అలంకార్
వివేకం	అన్నపూర్ణ
హలో	శ్రీనివాస
ఖాజీపాలెం	
ఎంసీఏ	విజయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
పిట్టవానిపాలెం	
ఇంద్రసేన	వెంక్రటామా పిక్చర్ ప్యాలెస్
కర్లపాలెం	
టెన్	తిరుమల వెంకటేశ్వర

అధికారులే మిగిలారు!

కొత్తపాలెం(పిట్టలవానిపాలెం):

మండలం లోని కొత్తపాలెం గ్రామంలో గురువారం జరి గిన జన్మభూమి మా ఊరు ఐదవ విడత కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన విరా మం అనంతరం ప్రజలు సర్దుకున్నారు. ఉద యం నుంచి భోజన విరా మం వరకు ఉన్న అర్జీదారులు అనంతరం ముఖ్య మంత్రి చం ద్ర బాబునాయుడు సందే శం వీక్షించేందుకు మాత్రం ఆసక్తి కనబరచలేదు. దీంతో అధికారులు మాత్రమే మిగి లారు.



సీఎం సందేశం వినేందుకు ఎదురు చూస్తున్న అధికారులు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో శరత్‌బాబు

ప్రజాసమస్యల పరిష్కార వేదికే జన్మభూమి: ఎంపీపీ సులోచన

ప్రజాసమస్యలు పరిష్కార వేదికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం అని ఎంపీపీ బీవీ సులోచన తెలిపారు. మండలంలోని అలకాపురం, కొత్తపాలెం గ్రామపంచాయతీ కార్యాలయా ల వద్ద గురువారం ఆయా గ్రామాల స ర్పంచులు దాసరి కమలమ్మ, పార్వతిల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వా రా ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పీర్డీ వి. సుజాత,ఆర్ఐ స్వప్న, ఏపీఎం సుజా త, పీఆర్ ఏఈ మోహనరావు, తహసీల్దార్ చిన్నం సుధారాణి, ఏవో లోకేశ్వరి, ఎంఈవో వి. వెంకటేశ్వరరావు, కార్యదర్శులు పద్మజ, కృష్ణమూర్తి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు అన్నపూర్ణ, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

వెల్లువెత్తిన అర్జీలు

కర్లపాలెం: మండలంలో గురువారం జరిగిన ఐదో విడత జన్మభూమి మాఊరు గ్రామసభలకు అర్జీలు వెల్లువెత్తాయి. రెండు గ్రామాలలో జరిగిన గ్రామసభలకు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 166 అర్జీలు అందాయి. పెదగొల్లపాలెం గ్రామంలో సర్పంచ్ మార్పు కనకరత్నం అధ్యక్షతన తహశీల్దార్ ఎన్‌వి ప్రసాద్ టీమ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభ జరిగింది. ఈసభ కు ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమావేశంలో వివిధ రకాల పింఛన్ల కోసం 34 అర్జీలు, రేషన్‌కార్డు కోసం 20, గృహాల కోసం 10, మొత్తం 64 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో నోడల్ అధికారి కెవి మోహనరావు, నియోజక వర్గం ప్రత్యేక అధికారి వెంకట సుబ్బయ్య, మండల ప్రత్యేక అధికారి ఏవీయస్ శాస్త్రి, జన్మభూమి కమిటీ సభ్యులు నక్కల వెంకటస్వామి, మండల ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

– దుండివారిపాలెం గ్రామంలో...

ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుఉ జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో పీడీఎస్ శరత్‌బాబు తెలిపారు. దుండివారిపాలెం గ్రామంలో సర్పంచ్ మందపాటి ఎస్తేరమ్మ అధ్యక్షతన ఎంపీడీవో శరత్‌బాబు టీమ్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలో రేషన్‌కార్డుల కొరకు 30 అర్జీలు, పించన్ల కోసం 12, గృహాల కోసం 2, ఇళ్ల స్థలాల కోసం 3 అర్జీలు వచ్చాయి. ఇల్ల స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని అక్కిరాజు ఎస్టీ కాలనీవాసులు 50 మంది అర్జీలు అందజేశారు. మొత్తం 102 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాడా వెంకటరత్నం, జన్మభూమి కమిటీ సభ్యుడు నక్కల వెంకటస్వామి, ప్రత్యేక అధికారి ఏవీఎస్ శాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

టైం స్కేల్ యూనియన్ అధ్యక్షుడు కె. నిరంజన్‌కుమార్

బాపట్లటౌన్: నాన్‌టీచింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరెడ్ల వెంకటేశ్వరరావు అస్యతప్రచారాలు మానుకోవాలని టైం స్కేల్ యూనియన్ అధ్యక్షుడు కె. నిరంజన్ కుమార్ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ కళాశాలలో గురువారం టైం స్కూల్ యూనియన్ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిరంజన్‌కుమార్ మాట్లాడుతూ వెంకటేశ్వరరావు టైం స్కేల్ యూనియన్ సభ్యులకు ఏమీ చేయకపోయినా సమస్యలు పరిష్కారం అయిన తర్వాత అవి తానే చేశానని కరపత్రాల్లో ముద్రించి పంచడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వాధికారులు తీసుకున్న నిర్ణయాలను కూడా తానే పోరాడి తీసుకువచ్చానని గొప్పులు చెప్పుకుంటున్నారన్నారు. ఇలాంటి విధానాలు మానుకోకపోతే త్వరలోనే కార్మికులు సరైన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో ఎం. కుమార్, ఏవీ నాగేశ్వరరావు, సీహెచ్, బాబు, ఎ. ఏడుకొండలరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టైంస్కేల్ యూనియన్ అధ్యక్షుడు కె. నిరంజన్ కుమార్

పౌష్టికాహారంతో ఆరోగ్యం

పిట్టలవానిపాలెం: పౌష్టికాహారంతో ఆరోగ్యంగా జీవించవచ్చని ఐసీడీఎస్ ఖాజీపాలెం సూపర్‌వైజర్ అన్నపూర్ణ తెలిపారు. అలకాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలతో ఆకుకూరల వంటకాలను ప్రదర్శించారు. ఆకుకూరలు వినియోగించడం వలన కంటి చూపు మెరుగవుతుందని తెలిపారు. బాలింతలు, గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పుష్పకుమారి, రత్నకుమారి, పార్వతి తదితరులు ఉన్నారు.



పౌష్టికాహారం గురించి వివరిస్తున్న సూపర్‌వైజర్

పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు

కర్లపాలెం: దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన మన్నెం ఏడుకొండలు హత్య కేసులో ముద్దాయిగా ఉన్న అదే గ్రామానికి చెందిన ఉప్పాల నాంచారయ్య రేపల్లెలో పురుగుల మందు తాగి మృతిచెందిన సంఘటన పాఠకులకు విదితమే. నాంచారయ్య మృతదేహానికి పోలీస్ బందోబస్తు మధ్య అతని కుటుంబ సభ్యులు గురువారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా ఇద్దరి మృతదేహాలకు అంత్యక్రియలు పూర్తి కావటంతో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

అలకాపురం ఉపసర్పంచికు పితృవియోగం


చిన వెంకట నరసరాజు (ఫైల్)

అలకాపురం(పిట్టలవానిపాలెం): అలకాపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచి మంతెన సుబ్బరాజు తండ్రి రిటైర్డు ఇంజినీర్ మంతెన చినవెంకట నరసరాజు (94) బుధవారం రాత్రి మృతి చెందారు. 1987లో ఉద్యోగ విరమణ చేసిన ఎంసీవీ రాజు సోదరులతో కలిసి అల్లూరు లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం ఆవరణలో కల్యాణ మండపం నిర్మించడం, అలకాపురం శివారు మండేవారిపాలెం సైఫన్ కాలువ వద్ద రూ.7.50 లక్షలతో వంతెన నిర్మించడం, రెడ్లపాలెంలో రామమందిరం నిర్మాణం వీరి దాతృత్వానికి నిదర్శనం. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. బాపట్ల శాసన సభ్యులు కోనరఘుపతి హైదరాబాద్ నుంచి ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ కన్వీనర్ మండేవిజయ్‌కుమార్, బాపట్ల ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంతెన గంగరాజు, ఖాజీపాలెం డిగ్రీ కళాశాల పాలక మండలి అధ్యక్షులు మంతెన నరసరాజు, బోసురాజు, కూనంపూడి వెంకటనరసరాజు పలువురు ఎంసీవీ రాజు భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళుర్పించారు.

కలగానే కంప్యూటర్ విద్య!

- అలంకారప్రాయంగా మారిన కంప్యూటర్లు
- పాఠశాలల్లో ప్రత్యేక శిక్షకులు లేకపోవడమే కారణం
- పట్టించుకోని అధికారులు


నిరుపయోగంగా ప్రభుత్వ పాఠశాలల్లోని కంప్యూటర్లు

బాపట్లటౌన్: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తేవాలనే ప్రభుత్వ ఆశయం ఆచరణలో నీరుగారుతోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల లక్షల రూపాయలు వెచ్చించి పాఠశాలకు పంపిణీ చేసిన కంప్యూటర్లు నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులకు కం ప్యూటర్ శిక్షణ అందని ద్రాక్షగానే మిగిలిం ది. మండల పరిధిలో మొత్తం 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు మరో ఆరు ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల న్నింటికి ప్రభుత్వం నాలు గేళ్ల క్రితమే లక్షలు విలువ చేసే కంప్యూటర్లను పంపిణీ చేసింది. కానీ ఆయా పాఠశాలల్లో అపోకర్యాల కారణంగా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ కొనసాగడం లేదు.

కంప్యూటర్ బోధకులను నియమించేనా..?

ఆయా పాఠశాలల్లో శిక్షకులను నియమించక పోవడంతో విద్యార్థులకు కంప్యూటర్ విద్య పూర్తిస్థాయిలో అందడమే లేదు. పలు పాఠశాలల్లో ప్రైవేటుగా శిక్షకులను నియమించుకుని శిక్షణ కొనసాగిస్తున్నా కూడా వారికి జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉండటంతో అక్కడ కూడా ఇబ్బందులు తప్పడం లేదు. కంప్యూటర్ శిక్షణ కోసం ప్రత్యేక శిక్షకులను నియమించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు కంప్యూటర్ విద్యను ప్రభుత్వం అందిస్తుందో, లేదోననే సందిగ్ధంలో ఉన్నారు.

కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది

మా పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నాయి. కానీ వాటిని మేము ఏ రోజు ఉపయోగించింది లేదు. కనీసం వాటిని ఏ విధంగా ఉపయోగించాలో కూడా మాకు తెలియదు. నేను 8వ తరగతిలో ఉన్నప్పటి నుంచి చూస్తేనే ఉన్నాను. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల్లో చదువుతోపాటు కంప్యూటర్‌పై కూడా అవగాహన కల్పిస్తున్నారు. మాకు మాత్రం 10వ తరగతికి వచ్చినా కనీసం కంప్యూటర్‌లోని భాగాలు వాటి పేర్లు కూడా తెలియదు. అధికారులు స్పందించి కంప్యూటర్ తరగతులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– ఎన్. శ్రీనివాసరావు, ముత్తాయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి

అయ్యప్ప ఆలయంలో 5వేల మందికి అన్నదానం


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్

కర్లపాలెం: శ్రీధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప ఆలయంలో గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం జరిగింది. తొలుత స్వామివారి ఆలయంలో జరిగిన పడిపూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స ఆంజనేయరాజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 5వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు పి.ఆంజనేయరాజు, కమిటీ సభ్యులు ఆట్ల వేణుమోహన్‌రెడ్డి, గాజుల శ్రీనివాసరావు, నాయుడు వెంకటనారాయణ, టీవీ.సుబ్బారావు, మెడతాటి గిరి, పరిమి దత్తాత్రేయ శర్మ, ఏడుకొండలు, స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందజేత

మంతెనవారిపాలెం(పిట్టలవానిపాలెం): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని జెడ్పీటీసీ సభ్యులు చిరసాని నారపరెడ్డి తెలిపారు. మండలంలోని మంతెనవారిపాలెం మంతెనవెంకటరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 64 మంది పదోతరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా ప్రతి ఏడాది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. స్టడీ మెటీరియల్‌ను సక్రమంగా చదువుకుని ఉత్తీర్ణతలో ఉత్తమ ఫలితాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. జయకుమార్, ఉపాధ్యాయులు సుబ్బారావు తదితరులు ఉన్నారు.

11న కార్పొరేషన్ రుణాల పంపిణీ

కర్లపాలెం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈనెల 11న కార్పొరేషన్ రుణాలు పంపిణీ చేస్తామని ఎంపీడీవో పీడీఎస్ శరత్‌బాబు గురువారం తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకుని ఎంపికైన అభ్యర్థులకు రుణాలు అందజేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొంటారని లబ్ధిదారులు తప్పనిసరిగా రావాలని శరత్‌బాబు కోరారు.

రేపు రామానగర్‌లో శ్రీనివాస కల్యాణం

మండల ధర్మప్రచారక్ డాక్టర్ శ్రీనివాసరావు


శ్రీనివాస కల్యాణం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు

బాపట్లటౌన్: మండలంలోని రామానగర్‌లో శనివారం శ్రీనివాస కల్యాణం కనుల పండవగా జరుగుతుందని మండల ధర్మ ప్రచారక్ బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని రామానగర్‌లో గురువారం శ్రీనివాస కల్యాణం కరపత్రాలను ఆవిష్కరించారు. బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 6న హిందూ ధర్మప్రచార పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు నగర సంకీర్తన, 3 నుంచి 4 గంటల వరకు భజన కోలాటం, 4 నుంచి 5 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్ట్ వారితో అన్నమాచార్య కీర్తనలు, 5 నుంచి 6 గంటల వరకు హరికథ కార్యక్రమం జరుగుతుందన్నారు. 6 నుంచి 8 గంటల వరకు శ్రీనివాస కల్యాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు తిరుపతి తిరుపతి దేవస్థానంలోని అర్చకులు, తిరుపతిలోని స్వామివారి విగ్రహాలను స్వయంగా తీసుకువచ్చి కల్యాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తీరప్రాంత గ్రామాల్లోని భక్తులు విరివిగా పాల్గొనాలన్నారు. సమావేశంలో చిల్లా సత్యనారాయణ, రామిశెట్టి నరసింహారావు, పులుగు వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం యువతకు ఆదర్శం

డీఎస్పీ డి. గంగాధరం


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డీఎస్పీ డి. గంగాధరం

బాపట్లటౌన్: అంబేడ్కర్ జీవితాన్ని నేటియువతరం ఆదర్శంగా తీసుకోవాలని డీఎస్పీ డి. గంగాధరం తెలిపారు. మండలంలోని మరుప్రోలువారిపాలెం దాసరివారిపల్లిలో గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని డీఎస్పీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాలైన దళిత, నిమ్నజాతుల అభ్యున్నతికోసం అహర్నిశలు పోరాడి భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనుడు అంబేడ్కర్ అన్నారు. బహుజన కెరటాల వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు మాట్లాడుతూ అంబేడ్కర్ లేకుంటే భారత దేశం ఇంత సురక్షితంగా ఉండేది కాదన్నారు. వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ విశేష కృషి చేశారన్నారు. గ్రామాల్లోని యువకులు మద్యానికి దూరంగా ఉండాలన్నారు. విగ్రహావిష్కరణలో అంటరానితన కులనిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జి. చార్వాక, దాసరివారిపాలెం గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య


మృతిచెందిన జాన్సన్‌బాబు

బాపట్లటౌన్: పురుగుమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని 7వ వార్డు, ఉప్పరపాలెంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీసుల కథనం ప్రకారం పట్టణానికి చెందిన కట్టుపల్లి జాన్సన్‌బాబు (35) ఎనిమిదేళ్ల క్రితం కర్లపాలెం మండలం, గణపవరం గ్రామానికి చెందిన ప్రమీలను వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు మగ పిల్లలున్నారు. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో జాన్సన్‌బాబు గురువారం మధ్యాహ్నం పురుగుమందు సేవించి పడుకున్నారు. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఏరియా వైద్యశాలలో మృతిచెందారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు –	ఖాళీ లేవు
రూ.500 గదులు –	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణసేవ–ఖాళీలేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

జీజీహెచ్ వైద్యసేవలు

10వ నంబర్ గది – గుండెజబ్బులు
20వ నంబర్ గది – సీటీఎస్ సర్జరీ
26వ నంబర్ గది – ప్లాస్టిక్ సర్జరీ
24వ నంబర్ గది – రక్తపరీక్షలు
4వ నంబర్ గది – ఎక్స్‌రే పరీక్షలు
12వ నంబర్ గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నంబర్ గది – ఓపీ (ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు రాస్తారు). డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ పొదిల ప్రసాద్ సూపర్‌స్పెషాలిటి అండ్ ట్రామాసెంటర్(కొత్తబిల్డింగ్) ఫస్ట్ ఫ్లోర్‌లో గుండె ఆపరేషన్లు (బైపాస్‌సర్జరీలు) చేయాల్సిన రోగులకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు చేస్తారు.
శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి. వైద్య సేవల్లో ఆటంకం కలిగితే జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు 9849903089 ఫోన్‌లో సంప్రదించవచ్చు.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6 గంటలకు, సీట్లు 33 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 8.15 గంటలకు, సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (గరుడ) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 46 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 40 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలకు, సీట్లు 41 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలకు, సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలకు, సీట్లు 21 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలకు, సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 35 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (సూపర్ లగ్జరీ) రాత్రి 10.15 గంటలకు, సీట్లు 31 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు సీతానగరం వద్ద గురువారం 1,216 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 600, బ్యాంక్ కెనాల్‌కు 100, నిజాంపట్నం కాల్వకు 50 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గురువారం 539.80 అడుగుల వద్ద ఉంది. ఇది 187.9106 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకు 9,438 ఎడమకాలువకు 7,258, ఎస్ఎల్‌బీసీకి 2,200, లాసెస్ 184 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్ ఫ్లోగా 19,080 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయంకు 2,444 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం 869.60 అడుగులు వద్ద ఉంది. ఇది 139.9705 టీఎంసీలకు సమానం.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌లో గురువారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.400, గరిష్ట ధర రూ.650, మోడల్ ధర రూ.500 పలికింది.

పసుపు ధరలు

దుగ్గిరాల : పసుపు మార్కెట్ యార్డులో గురువారం 337 బస్తాల పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.2,400. గరిష్ట ధర రూ.6,950. మోడల్ ధర రూ.6,901 పలికింది. కాయ కనిష్ట ధర రూ.2,000. గరిష్ట ధర రూ.6,950. మోడల్ ధర రూ.6,900 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	09	సొర	8, 13
వంకాయ	15, 20	పొట్ల	18,20
బెండ	20	పెద్ద చిక్కుళ్లు	32, 44
మిర్చి	23, 27	చామ	35
కాకర	28, 36	కంద	30
బీర	28	బీట్‌రూట్	25
క్యాలీఫ్లవర్	15, 20	కీర	17
క్యాబేజి	15	ఫ్రెంచిబీన్స్	35
క్యారెట్	47	క్యాప్సికం	45
దొండ	20, 28	అల్లం	44
బంగాళదుంప	16	మునగ(ఒకటి)	10,12
ఉల్లిపాయలు	42, 44	చిలగడ దుంప	20, 28
గోరుచిక్కుళ్లు	23	పండుమిర్చి	35
దోస	22		

–కొరిటెపాటు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	:	172
చికెన్ స్కిన్‌లెస్	:	182

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.88

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
30.2°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్



హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు




జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

అక్రమ రిజిస్ట్రేషన్‌లో..
అడ్డంగా దొరికిన టీడీపీ నాయకుడు

- సొంత వర్గం వారే ఫిర్యాదుదారులు
- రెవెన్యూ శాఖ విచారణలో వెల్లడైన వాస్తవాలు
- రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ లేఖ



రిజిస్టర్ చేయించుకున్న స్థలం



రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కలెక్టర్ లేఖ

మాచర్ల: తెలుగుదేశం పార్టీలోని రెండు వర్గాలు భూ ఆక్రమణలో పోటాపోటీగా ప్రయత్నాలు చేసి, ఈ విషయంలో విడిపోయి పోటాపోటీగా ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కోన శశిధర్ విచారణ జరిపించగా 7వ వార్డులో నివాసముండే 12వ వార్డు కౌన్సిలర్ 3.87 ఎకరాల భూమిని అక్రమంగా రిజిస్టర్ చేయించుకున్నట్లు గుర్తించి ఆ భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ శశిధర్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు లేఖ రాశారు. ఈ విషయం ప్రస్తుతం పట్టణంలోని రెండు వర్గాలలో హాట్‌టాపిక్‌గా మారింది. వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని 7వ వార్డులో అధికార పార్టీకి చెందిన వార్డు ప్రజాప్రతినిధి బినామీ పేరుతో ఆక్రమించుకున్న 3.87 ఎకరాల అసైన్డ్ భూమిని మోసగింపు ధోరణితో పుట్లూరి శ్రీనివాసరెడ్డి అనే పేరుతో సర్వేనెం. 1347/1 గల స్థలాన్ని రిజిస్టర్ చేయించుకున్నట్లు అదే పార్టీకి చెందిన వంగవరపు కోటేశ్వరరావు జిల్లా కలెక్టర్‌కు గతేడాది జూన్ 19న మీ కోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీనిపై దృష్టిసారించిన జిల్లా కలెక్టర్ కోన శశిధర్ ఆ స్థల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తమకు స్వాధీన పరచాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్‌కు లేఖ రాశారు. దీనిపై రెవెన్యూ అధికారులు జూన్ 28వ తేదీన విచారణ జరిపారు. ఆ తర్వాత విచారణలో తేలిన అంశాల ఆధారంగా జిల్లా కలెక్టర్ కోన శశిధర్ పట్టణంలోని 1347/1లో 3.87 ఎకరాల స్థలం షేక్ యడ్లవల్లి ఖాసిం తండ్రి మదార్‌సాహెబ్‌కు 126/8 నంబర్‌పై డికె పట్టా మంజూరు చేయటం జరిగిందని, రిజిస్ట్రేషన్ నిషిద్ధమైన యు/ఎస్ 22ఎ నిబంధనలకు విరుద్ధంగా చిన్న వెంకటరామిరెడ్డికి బినామీగా ఉన్న పుట్లూరి శ్రీనివాసరెడ్డి రిజిస్టర్ చేయించుకోవటం చెల్లదని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న డి.నెం.864/2003ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ లిఖిత పూర్వకంగా కోరారు. ఈ నేపథ్యంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. మొదటి నుంచి ఆ ప్రాంతంలో భూ ఆక్రమణలలో ముందంజలో ఉన్న వెంకటరామిరెడ్డిపై అదే పార్టీకి చెందిన ఓ కీలక నాయకుడి మద్దతుతో కొంత మంది ఫిర్యాదు చేశారు. దీంతో అధికార పార్టీ కౌన్సిలర్ అక్రమ భూ రిజిస్ట్రేషన్‌లో అడ్డంగా దొరికిపోయారు.

బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే అరెస్టు



తాలుకా పోలీసు స్టేషన్ వెలుపల నాయకుల నినాదాలు

గుంటూరు ఈస్ట్: ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడులోని దళిత కుటుంబాలను పరామర్శించేందుకు గుంటూరు నుంచి బయలుదేరిన వివిధ ప్రజాసంఘాలకు చెందిన 14 మంది నాయకులను ఏటుకూరు బైపాస్ వద్ద పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారిని తాలుకా పోలీస్టేషన్‌కు తరలించి సాయంత్రానికి పూచికత్తుపై బెయిల్ ఇచ్చి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు జాతీయ యువజన అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ మాట్లాడుతూ బాధితులకు వ్యతిరేకంగా నిందితులకు అండగా నిలుస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్ మాట్లాడుతూ బాధితులను పరామర్శించేందుకు ప్రజాసంఘాల నాయకులు శాంతియుతంగా వెళ్తుంటే అరెస్టు చేయడం దారుణమన్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు బత్తుల వీరాస్వామి, జాలాది అరుణ, ఎన్.జే.విద్యాసాగర్, జీవీఆర్ కుమార్, ఉప్పలనాటి మునయ్య, ఎన్.నీలాంబరం, కొండపల్లి విల్సన్, చుక్కా దేవరాజు, కొక్కిరిగడ్డ శ్యామ్, మన్నె ముత్తయ్య, జొన్నల గడ్డ శ్రీకాంత్ ఉన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



గాయపడిన గొట్టిపాడు దళితులను పరామర్శిస్తున్న రమేష్‌కుమార్

ప్రత్తిపాడు: పెదగొట్టిపాడులో దళితులపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్ డిమాండ్ చేశారు. పెదగొట్టిపాడులో గురువారం పర్యటించారు.

దళితులకు పరామర్శ..

దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోదా రమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇరువర్గాల దాడిలో గాయపడిన దళితులను గురువారం రమేష్‌కుమార్ పరామర్శించారు. అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రభాకర్, మోహన్, వసంత్ బాబు, రాజు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు ఖండన..

దళితులను పరామర్శించేందుకు పెదగొట్టిపాడు వస్తున్న వివిధ ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఎం ప్రత్తిపాడు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కె ఆదినారాయణ తెలిపారు. గొట్టిపాడు దళితవాడ ప్రజలకు కలెక్టర్, ఎస్పీలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు అస్వస్థత



108లో విద్యార్థులను తెనాలికి తరలిస్తున్న దృశ్యం

అమృతలూరు: రహదారి వెంట ఉన్న పిచ్చి దుంపలు తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన అమృతలూరులో గురువారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 6వ తరగతి చదువుతున్న నాగరాజు, పి.పవన్‌కుమార్, పి.గోపి ఔట్ బెల్ కొట్టడంతో మూత్ర విసర్జనకు యలవర్రులో రోడ్డులో బయటకు వెళ్లారు. రహదారి వెంట ఉన్న పిచ్చి దుంపలను తినడంతో కొద్దిసేపటికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఉన్నట్టుండి కడుపులో నొప్పి, మంట, నోటి వెంట దురుద రావడంతో విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. వాంతులు కూడా అవ్వడంతో వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో 108 వాహనం ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితి బాగానే ఉన్నా, రెండు రోజుల పాటు పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు వైద్యులు తెలిపారు. నాగరాజుది స్థానిక ఉత్తర దళితవాడ కాగా, పవన్‌కుమార్, గోపిలు వినుకొండ ప్రాంతానికి చెందిన విద్యార్థులు. వీరిద్దరూ స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ.. హైస్కూలులో విద్యనభ్యసిస్తున్నారు.

గుండెపోటుతో రైల్వేస్టేషన్‌లో సత్యం మృతి

మృతదేహాన్ని సందర్శించి సానుభూతి తెలిపిన అంబటి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న అంబటి రాంబాబు, పక్కన నాయకులు (ఇన్‌సెట్‌లో)సందెపోగు సత్యం మృతదేహం

సత్తెనపల్లి: గుండెపోటుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట మండల అధ్యక్షుడు సందెపోగు సత్యం (60) మృతి చెందిన సంఘటన గురువారం సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు.. నాబార్డు ఏజీఎంగా పని చేస్తూ పదేళ్ల క్రితం సత్యం వీఆర్ఎస్ తీసుకున్నారు. ఈయనకు భార్య రత్నకుమారి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్వగ్రామం అచ్చంపేట అయినప్పటికీ ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. నూతన సంవత్సర వేడుకలకు అచ్చంపేట వచ్చిన ఆయన గురువారం హైదరాబాద్ వెళ్లేందుకు అచ్చంపేట నుంచి ఆర్టీసీ బస్సులో వచ్చి రైల్వేగేటు వద్ద దిగారు. అక్కడ నుంచి నడుచుకుంటూ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న ఆయన హైదరాబాద్ వెళ్లేందుకు శబరి ఎక్స్‌ప్రెస్‌కు టిక్కెట్ తీసుకునే క్రమంలో ఒక్కసారిగా గుండె నొప్పి వచ్చి కూలపడ్డారు. గుండెపోటుతో మృతి చెందారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున అచ్చంపేట సర్పంచిగా, గ్రంధశిరి ఎంపీటీసీ సభ్యుడిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో సత్యం ఓటమిపాలయ్యాడు. వైఎస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్త కావటి శివనాగ మనోహర్‌నాయుడు రైల్వేస్టేషన్‌కు చేరుకొని మృతి పట్ల వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రైల్వేస్టేషన్‌కు వచ్చిన డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి తన వైద్యశాలకు చెందిన అంబులెన్స్‌లో మృతదేహాన్ని స్వగ్రామమైన అచ్చంపేటకు తరలింప చేశారు. మృతదేహాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు సందర్శించారు.

మారణాయుధాలతో యువకుల హల్‌చల్

మంగళగిరి: పట్టణ పరిధిలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలో ఉండే కొంతమంది యువకులు తమ హవాను చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దానిలో భాగంగానే గురువారం తెల్లవారుజామున సమీపంలో నివాసముంటున్న మరో యువకుడి కోసం కాపాల కాశారు. బెదిరించడానికి వచ్చినటువంటి యువకుడికి అదే ప్రాంతానికి చెందినటువంటి యువకుడు రూ.1000 ఇవ్వాల్సి ఉండగా కత్తులతో బెదిరించి, ఆ డబ్బులను వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే సదరు యువకులు బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రధాన రహదారిపై అటు ఇటు తిరగడం గమనించిన కొంతమంది వారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి యువకులను సోదా చేయగా కత్తి లభించింది.

కనుమలచెర్వులో వృద్ధురాలి హత్య



హత్యకు గురైన గుమ్మా వీరకోటమ్మ

బొల్లాపల్లి: కనుమలచెర్వులో గురువారం గుమ్మా వీర కోటమ్మ(60) పొలంలో హత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీర కోటమ్మ, పాలం పాల అంజయ్య ఇద్దరికీ చెందిన పొలం హద్దుల విషయంలో గత కొంత కాలంగా వివాదం జరుగుతుంది. ఇటీవల నూతన సంవత్సర వేడుకల సమయంలో ఇరు కుటుంబాలకు చెందిన కొడుకుల మధ్య వివాదం నెలకొని ఘర్షణకు దారితీసింది. గురువారం పొలం వద్ద వీర కోటమ్మ కుమారుడు చిన మునెయ్యపై పాలం పాల అంజయ్య కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారు. పొలం వద్దకు వెళ్లిన కోటమ్మ కుమారుడిని రక్షించుకునేందుకు అడ్డు వెళ్లగా ఆమెపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడి ఆమె మృతి చెందింది. ఎస్సై ఎం.వి.చరణ్ సంఘటన ప్రాంతానికి చెరుకొని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ తెలిపారు.

కళకు కష్టకాలం



- వెదురు బొంగులతో కళాఖండాల తయారీ
- చైన్నై నుంచి గుంటూరు వచ్చి స్థిరపడిన సుబ్రమణ్యం
- ఇంజనీరింగ్, పాఠశాలల విద్యార్థులకు శిక్షణ
- పూట గడవక నానా తంటాలు



షిప్

బీటెక్, బీఆర్క్ చదవలేదు. అయినా గుంటూరుకు చెందిన సుబ్రమణ్యం అద్భుతమైన కళా ఖండాలను తయారు చేస్తున్నాడు. చైన్నైలో పుట్టి పెరిగిన సుబ్రమణ్యం పెద్దగా చదవలేదు. చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడం నేర్చుకున్నాడు. చైన్నైలో జీవితం గడవకపోవడంతో నెల్లూరు జిల్లాకు వలస వచ్చాడు. అక్కడ రాజు అనే వ్యక్తి వద్ద బొమ్మలు తయారు చేయడం పూర్తిగా నేర్చుకున్నాడు. నెల్లూరు లోనే వచ్చిన సంపాదనతో చిన్న గుడిసెలో జీవనం సాగిస్తున్నాడు. సాఫీగా సాగుతున్న సమయంలో కొందరు ఆయన స్థలాన్ని ఆక్రమించుకోవడంతో చేసేదిలేక నాలుగేళ్ల క్రితం గుంటూరులోని ప్రకాష్‌నగర్‌లో స్థిరపడి అరండల్‌పేట 1వ లైనులో రోడ్డు మీద కళాకృతులను తయారు చేసి అమ్ముతున్నాడు.

– నెహ్రూనగర్ (గుంటూరు)

పెద్ద కళా ఖండాలు తయారు చేయగలడు....

ప్రపంచంలో గుర్తింపు పొందిన ఈఫిల్ టవర్‌ను అలవోకగా తయారు చేస్తాడు. పెద్ద పెద్ద అపార్టమెంట్‌లు, షిప్‌లు, పక్షులు, రాజ కోటలు, బొమ్మలను వెదురు, చీపురు పుల్లలతో అద్భుతంగా తయారు చేస్తున్నాడు. తాజ్‌మహాల్ వంటి చారిత్మక కట్టడాలను సజీవంగా చూపుతాడు .108 రకాల బొమ్మల తయారీలో సుబ్రమణ్యం సిద్ధహస్తుడు. బర్మా, టైటానిక్ షిప్‌లు వంటి వాటి ధర రూ.600 నుంచి ఉంటుంది. వీటి తయారీకి మూడు నుంచి ఐదు రోజులు సమయం పడుతుంది. అదే ఈఫిల్ టవర్ తయారు చేయడానికి 20 రోజులు దాకా సమయం పడుతుందని సుబ్రమణ్యం తెలిపాడు. కొంత మంది దళారులు తన వద్ద తక్కువ రేటుకు కొని అధిక రేటుకు విక్రయిస్తున్నారని చెబతున్నాడు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు పాఠాలు



తన ప్రతిభను చూసిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తమ కాలేజీకి తీసుకెళ్లి విద్యార్థులకు అపార్ట్‌మెంట్‌లు, బ్రిడ్జిలు తయారీపై శిక్షణ ఇప్పిస్తుంటారు.

దుర్భర జీవనం

ఇంత కష్టపడి తయారు చేసిన వస్తువులకు ప్రజల నుం,చి అంతంత మాత్రమే అదరణ లభించడంతో పూట గడవడమే కష్టమైపోయింది. వారానికి ఒకటి అమ్ముడుపోవడమే కష్టంగా ఉందని సుబ్రమణ్యం చెబుతున్నాడు. ఒక కుమార్తెకు పెళ్లి చేయగా మరో కూమార్తెను చదివించుకుంటున్నాడు.

ప్రభుత్వం సహాయం అందించాలి

నాలుగేళ్లుగా రోడ్డు మీదే వస్తువులను తయారు చేసి అమ్ముతున్నాను. ప్రభుత్వం సహాయం చేసి చిన్న కొట్టు ఏర్పాటు చేస్తే వ్యాపారం చేసుకుంటాను. హస్తకళలు, లేపాక్షి వంటి ప్రదర్శనల్లో ఏర్పాటు చేసే స్టాల్స్లో అవకాశం ఇస్తే ప్రతిభను చూపించుకుంటాను.



షిప్ తయారీలో నిమగ్నమైన సుబ్రమణ్యం

మాయమాటలతో మోసం చేస్తున్న ముఖ్యమంత్రులు

గుంటూరువెస్ట్: రెండు రాష్ట్రాల్లోనూ ముఖ్యమంత్రులు మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ విమర్శించారు. రెండు రోజులుగా స్థానిక కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను ఆయన గురువారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఎంతో కృషిచేసి రాజీలేని పోరాటాలు చేసిన తమ నాయకుడు మంద కృష్ణ మాదిగను నేడు అకారణంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ప్రశ్నించే వారిపై వ్యతిరేకులుగా ముద్ర వేస్తూ రాజరికపు వారసత్వాన్ని తలపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం హైటెక్ మంత్రాన్నే జపిస్తున్నారన్నారు. 23 ఏళ్ల నుంచి చంద్రబాబు మాదిగలను మోసం చేస్తూనే ఉన్నారన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి చలిమంటలు కాచుకుంటున్న ముఖ్మమంత్రికి కేవలం మాదిగలే కాకుండా, ప్రజలంతా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌కు నిరసనగా రెండు రాష్ట్రాల్లోనూ రానున్న రోజుల్లో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వంట్ర ఏసుబాబు మాదిగ, మల్లవరపు నాగయ్య మాదిగ, వి.కుమారస్వామి మాదిగ, ఏసుపోగు వాణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

చీరల చోరీ ముఠా అరెస్టు



చీరల దొంగల ముఠాలోని మహిళలు

విజయవాడ: డబ్బున్న వాళ్ల మాదిరిగా నటించి షాపుల్లో చీరలు అపహరించే తొమ్మిది మంది అంతర్రాష్ట్ర దొంగల ముఠాను గురువారం సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.20 వేలు ఖరీదు చేసే 7 చీరలను స్వాధీనం చేసుకున్నారు. యనమలకుదురులో లోటస్ మార్ట్ ఏరియాలో జెండా చెట్టు రోడ్డు వెంకటేశ్వరా టవర్స్‌లో ముఠా నాయకురాలి ఇంట్లో దొంగల ముఠా సమావేశమ్వగానే సీసీఎస్ పోలీసులు మందస్తు సమాచారంతో వారిని అరెస్టు చేశారు. నిందితులను విచారించగా వారు పాత నేరస్తులని, గతంలో రాష్ట్రంలో అనేక చోట్ల చీరల దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. యనమలకుదురుకు చెందిన కంపా రత్నాలు ప్రధాన నిందితురాలు. ఆమెతో పాటు రామలించేగశ్వరనగర్‌కు చెందిన దేవరకొండ సుభాషిణి, దేవరకొండ శారద, కట్టా యశోద, సాదుపాటి వెంకటేశ్వరమ్మ, సాదుపాటి తిరపతమ్మ, జి.కొండూరు మండలం చెవిటూరుకె చెందిన పొన్నూరు మల్లి, చిలూకూరి నాగమణి, గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చదల కనకదుర్గను అరెస్టు చేశారు.

పెదకాకానిలో ఎమ్మార్పీఎస్ కార్యకర్త హల్‌చల్

- తహసీల్దార్ కార్యాలయంలోకి పెట్రోల్, కిరోసిన్ బాటిళ్లతో వెళ్లి తాళాలు వేసుకున్న రోశయ్య
- నాలుగు గంటల ఉద్రిక్తతకు తెరదింపిన పోలీసులు

పెదకాకాని : గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్త వరికుంట రోశయ్య గురువారం ఉదయం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాడు. ఆ సమయంలో గ్రామ నౌకరు కార్యాలయం ఊడ్చి బయటకు వచ్చింది. దీంతో ఆయన లోపలకి బ్యాగ్, ప్లకార్డులతో వెళ్లి కార్యాలయానికి రెండు వైపులా ఉన్న గ్రిల్స్‌కు మూడు తాళాలు చొప్పున బిగించి లోపల కూర్చున్నాడు. అతని వద్ద ఉన్న బ్యాగులో రెండు లీటర్ల కిరోసిన్, లీటర్ పెట్రోల్, అగ్గిపెట్టె, తాడు ఉన్నాయి. జన్మభూమి కార్యక్రమానికి నివేదికలతో వెళ్లేందుకు కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వోలు తాళాలు బిగించి ఉండటాన్ని చూసి అవాక్కయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, పంచాయతీ కార్యదర్శి, సర్పంచి, రెవెన్యూ అధికారులు చర్చించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో గుంటూరు డివిజన్ రెవెన్యూ అధికారికి సమాచారం ఇచ్చారు. అప్పటికే తలుపులు తీసేందుకు కట్టర్‌ను పిలిపించగా ఆయన బ్యాగ్‌లో నుండి కిరోసిన్ డబ్బా తీయడంతో ఆగిపోయారు. ఆర్డీవో శ్రీనివాసరావు అక్కడికి చేరుకుని డిమాండ్లపై మాట్లాడుతుండగా కార్యాలయంలోకి వెళ్లే మరో గదికి ఉన్న కిటికీని తొలగించారు. పోలీసులు లోపలకి వెళ్లి రోశయ్యను అదుపులోకి తీసుకున్నారు. రోశయ్యను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు.



తహసీల్దార్ కార్యాలయం లోపల రోశయ్య

రుణం మంజూరు చేయాలని కోరితే జన్మభూమి కమిటీని కలవాలన్నారు

తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లిన రోశయ్య మాట్లాడుతూ జన్మభూమి కమిటీలను రద్దు చేయాలి.. మండలంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిలిపివేయాలి, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పూచీకత్తు లేకుండా మంజూరు చేయాలి, మాదిగల శ్మశానికి ప్రహరీగోడ , పాత శ్మశానంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా షాపులు నిర్మించాలి.. పెదకాకాని పంచాయతీ కార్యదర్శిని, ఎలక్ట్రికల్ ఏఈని విధుల నుంచి తొలగించాలి. అంబేద్కర్‌నగర్, జ్యోతినగర్‌కు తాగు నీరు సరఫరా చెయ్యడంతో పాటు అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రోశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.



రోశయ్యతో చర్చలు జరుపుతున్న ఆర్డీవో


11 మంది డీఎస్పీలకు పోస్టింగ్

సాక్షి, అమరావతి: పోస్టింగ్ కోసం వేచి చూస్తున్న 11 మంది డీఎస్పీలను వివిధ విభాగాల్లో నియమిస్తూ డీజీపీ మాల కొండయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయనగరంలోని ఏపీఎస్పీ ఐదో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌గా టి.మోహన్‌రావు, శ్రీసిటీ డీఎస్పీగా విమల కుమారి, విజయవాడ సీటీసీ ఏసీపీగా ఎస్.వెంకటరావు, విజయవాడ ఏసీపీలుగా జి.ఉదయ్‌కుమార్, ఎస్కె మక్బుల్, లాల్ అహ్మద్ షేక్, ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీలుగా ఉమాపతి వర్మ, కేవీఎన్ఎన్ ప్రసాద్, గుంటూరు రూరల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీగా ఎస్.విజయశేఖర్, అనంతపురం సీసీఎస్ డీఎస్పీగా ఇ.శ్రీనివాసులు, ఎస్పీఎఫ్ డీఎస్పీగా టి.కృష్ణను నియమించారు.

పుస్తకం.. భవితకు నేస్తం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): గత ఏడాది ఐజీఎఫ్ఎల్ అనే జాతీయ సంస్థ ఒకటి మనదేశంలోని 15 ప్రధాన నగరాల్లో 8 నుంచి 14ఏళ్ల బాలలపై సర్వే నిర్వహించింది. అందులో రోజూ పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులను ఎంపికచేసి సర్వేకు అవసరమైన సమాధానాలను తీసుకుంది. ఈ సర్వేలో పలు ఆందోళన కలిగించే అంశాలు బయటకువచ్చాయి. మనదేశంలో పాఠ్యేతర పుస్తకాలను చదివే వారి సంఖ్య కేవలం 15 శాతంలోపే ఉందని తేలింది. అంతేకాకుండా పాఠ్యపుస్తకాలను కూడా రోజూ చదివే వారి సంఖ్య ఆశించినంతగా లేదని, అది కూడా ఆందోళన కలిగించే రీతిలోనే ఉందని సర్వేలో స్పష్టమైంది. పాఠ్యేతర పుస్తకాలు చదివినప్పుడే బాలలు మరింత విజ్ఞానవంతంగా తయారవుతారని ఆ సంస్థ పేర్కొంది.

చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో.. అని వీరేశలింగం పంతులు చెప్పిన భావజాలం నేడు ఏదీ? అంటే ఏ ఒక్కరి నుంచి సమాధానం ఉండదు. సెల్‌ఫోన్లు, కంప్యూటర్ల ప్రపంచంలో చిన్నారులు పుస్తక పఠనానికి దూరమవుతున్నా.. భావిభారతం దారి మారుతున్నా.. సరిదిద్దే వారు రారు. దీంతో విజ్ఞానంలో ఉన్నత స్థానాలకు చేరాల్సిన చిన్నారులు, ఆధునిక పోకడలతో అధఃపాతాళానికి చేరుతున్నారు. పిల్లల్లో పుస్తక పఠనంపై ఇటీవల నిర్వహించిన ఓ సర్వే భయంకరమైన నిజాలు తెలిశాయి.



సాంకేతిక ప్రపంచం మోజులో..

నేడు సమాజంలో అందుబాటులోకి వస్తున్న సాంకేతిక ప్రగతి బాలలను ఏమారుస్తోంది. సాంకేతిక ప్రగతి నేపథ్యంలో ప్రతి ఒక్కరి చేతిలో కనిపించే సెల్‌ఫోన్, గాడ్జెట్, టీవీ బాలలను పుస్తకాల నుంచి దూరం చేస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఊహ వచ్చిన ప్రతి చిన్నారి తన తల్లిదండ్రుల నుంచి సెల్‌ఫోన్ తీసుకుని నచ్చిన ఆటలాడటం అలవాటు చేసుకుంటున్నాడు. గాడ్జెట్ నుంచి ఎనిమేటెడ్ రైమ్స్‌ను తల్లిదండ్రులే అలవాటు చేస్తున్నారు. దీనిని చిన్నారులు వ్యసనంగా మార్చుకుంటున్నారు. ఫలితంగా పుస్తకాలు చదివే సమయం, అలవాటుకు దూరమవుతున్నారు.

తల్లిదండ్రులూ మారండి

- పిల్లలకు ఫోన్, ఇతర సాంకేతిక పరికరాలను అలవాటు చేయకండి.
- పుట్టినరోజులు, ఇతర సందర్భాల్లో పుస్తకాలను బహుమతులుగా ఇవ్వండి.
- పాఠ్యేతర పుస్తకాలను ఎక్కువగా చదివించండి.
- దినపత్రికలతో పాటు పిల్లల పత్రికలను కూడా వేయించి కొంత సమయం వాటిని చదివేలా ప్రోత్సహించండి.
- ఆసక్తి కలిగించే పుస్తకాలను పిల్లల చేతికి ఇచ్చి అందులోని ప్రశ్నలను అడుగుతూ ప్రోత్సహించండి.
- సెలవులు, ఇతర ఖాళీ సమయాల్లో తరచూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదివేలా చూడండి.
- పుస్తక మహోత్సవాలకు క్రమం తప్పకుండా తీసుకురండి.
- పుస్తకాలను చదవటం వల్ల కలిగే లాభాలను తెలియజేయండి.

ఉపాధ్యాయులూ ఇలా చేయండి

- ప్రతి స్కూల్‌లో తప్పనిసరిగా గ్రంథాలయం ఉండేలా చూడండి.
- ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వారంలో కొన్ని గంటలు ఆ థాలయంలో పుస్తకాలు చదివేలా ప్రోత్సహించండి.

పుస్తకంతోనే సన్మార్గం



పుస్తకంతోనే మానవ వికాసం సాధ్యమవుతుంది. అటువంటి బహుమానాన్ని పిల్లలకు బాల్యంలోనే అందించాలి. పుస్తక పఠనం బాల్యం నుంచే కొనసాగితే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారు. పిల్లలు పుస్తకాలకు దూరమవడం భవిష్యత్తుకు ప్రమాదకరం. ఈ ప్రమాదాన్ని నివారించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే.

- డాక్టర్ జేవీ చలపతిరావు, ఆంధ్ర భాషా విభాగాధిపతి, కేబీఎన్ కళాశాల

ఒత్తిడిని దూరంచేసే సాధనం



పుస్తకం విద్యార్థుల్లో ఒత్తిడిని దూరంచేసే సాధనం. ఒత్తిడిని తట్టుకోలేక ఇటీవల ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇందుకు కారణం బాల్యంలో పుస్తక పఠనం అలవాటు చేయకపోవడమే. పుస్తకాలను చదివే అలవాటు బాల్యం నుంచి కొనసాగిస్తే అన్ని రకాలుగా మేలు కలుగుతుంది.

- డాక్టర్ ప్రసాద్‌బాబు, సహాయ సంచాలకుడు, ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రం

ఘనంగా పుస్తకప్రియుల పాదయాత్ర



పుస్తకప్రియుల పాదయాత్రను జెండాఊపి ప్రారంభిస్తున్న యార్లగడ్డ



ప్రదర్శన ముందు కదిలిన దేవతామూర్తుల వేషధారులు

విజయవాడ కల్చరల్:

పుస్తక మహోత్సవంలో భాగంగా గురువారం విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకప్రియులు పాదయాత్ర నిర్వహించారు. మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సీనియర్ సంపాదకుడు కె.శ్రీనివాస్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఎమెస్కో బుక్‌హౌస్ నిర్వాహకుడు విజయ్‌కుమార్, సొసైటీ సభ్యుడు శీరం రామారావు, ప్రతికా సంపాదకులు కొత్తపల్లి రవిబాబు, చలపాక ప్రకాష్ కలిమిశ్రీ, కొల్లూరి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి 700 మందికిపైగా విద్యార్థులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. తెలుగు భాషా వైభవం, పుస్తకాల ప్రాధాన్యం, సామెతలు ప్లకార్డుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ నుంచి ఏలూరు రోడ్డు, సూర్యారావుపేట మీదుగా యాత్ర పుస్తక ప్రాంగణానికి చేరుకుంది.

బుక్ ఫెస్టివల్‌లో నేడు

- సాయంత్రం 3 గంటలకు 'కథ' అంశంపై సీవీ సాహితీ వేదికపై సదస్సు జరుగుతుంది. ప్రముఖులు పాల్గొని ప్రసంగిస్తారు.
- సాయంత్రం 6 గంటలకు 'రసాయన మూలకాల రహస్యాలు' కుప్పిలి పద్మ కథల పుస్తకావిష్కరణలు సాహితీ వేదికపై జరుగుతాయి.
- సాయంత్రం 7 గంటలకు సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో 'ఇంటి పేరు ఇంద్రగంటి' పుస్తకావిష్కరణ సాహితీ వేదికపై జరుగుతుంది.
- రాత్రి 8 గంటలకు 'లాకర్ నంబరు 369' పుస్తకావిష్కరణ సాహితీ వేదికపై జరుగుతుంది.

– వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

పుస్తక పఠనంతో సంపూర్ణ జ్ఞానం



సభలో మాట్లాడుతున్న ఎస్.వెంకటనారాయణ

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ జ్ఞానం సిద్ధిస్తుందని ప్రముఖ పాత్రికేయుడు ఎస్.వెంకటనారాయణ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా పుస్తకప్రియుల పాదయాత్ర గురువారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్ నుంచి పుస్తక మహోత్సవ ప్రాంగణం వరకూ జరిగింది. అనంతరం సీవీ సాహిత్యవేదికపై పాదయాత్ర ముగింపు సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.వెంకటనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో పబ్లిషింగ్ రంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందన్నారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పాఠ్యేతర గ్రంథాలను, ఇతర సాహిత్యాలను చదివినప్పుడే వ్యక్తిత్వం వికసిస్తుందన్నారు. మాజీ ఎంపీ, సాహితీవేత్త యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చంద్రన్న కానుకలా పాఠశాల విద్యార్థులకు పుస్తక మహోత్సవంలో రాయితీలపై పుస్తకాలను అందించాలన్నారు. సీనియర్ సంపాదకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాషా పరిపుష్టికి పాలకులు నిర్దిష్ట చర్యలు తీసుకున్నప్పుడే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ సభలో భాషా శాస్త్రవేత్త శ్రీనివాస్, పుస్తక మహోత్సవ సమన్వయకర్త ఎమెస్కో విజయ్‌కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధి పెద్ది రామారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ప్రజా సంకల్ప యాత్ర





ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అద్వైర్య

నవ వసంతం

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నిం



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లి




...డొద్దు : పెద్దూరులో ఓదార్పు


అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..


ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..


...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతక వచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారం లోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసు కుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియో జకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే


...ం

• కోలాహలం


పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట


దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచే స్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికు న్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – *పలమనేరు*

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపి స్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – *పలమనేరు*

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెప రెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడ వున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – *బి.కొత్తకోట*

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దిన సరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేత నాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – *పలమనేరు*

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయ లు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండ నిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నా డని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అను కున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – *తిరుపతి మంగళం*

EDUCATION

■Free EducationinAbroad.ఇటలీలోని ప్రపంచ టాప్ యూనివర్సిటీలలో M.S & M.B.A కోర్సులకు అడ్మిషన్స్ పొందండి. 2సం॥ల కోర్సుకు 25లక్షల స్కాలర్‌షిప్‌పొందండి.9959622388,94949 42468 [G-698]

■Study in USA, AUS, CANADA 2సం॥ల మాస్టర్స్ & MBA కోర్సులకు 10 లక్షల స్కాలర్‌షిప్ పొందండి. వివరాలకు 99596 22388, 9494942468 [G-699]

■జనవరి 18 డిగ్రీ(Dis)తో ఆంధ్రా యూనివర్సిటీ OneSitting/పూర్వవిద్యలేకుండా 2 1/2 సం॥రాల B.Sc, B.Com, BA, B.Techలను ఒకే సం॥లో ఇంటర్,10thలనుపాసైతే పొందుటకై.9346446079 [G-676338]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్సిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆధర్ష్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కేర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326092 [G-691]

■Inter/Degree One Sitting Direct 10th, B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & PG. Cont : 8184804474,9703811166 [P- 146]

SPOKEN ENGLISH

■చాలెంజ్ ఇంగ్లీషు 50 గంటలో 50 రోజులలో మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. ప్రామాణిక 7/1 అరండల్‌పేట, గుంటూరు. Ph: 94405 39029 [G-684]

REALESTATE

FLAT FOR SALE

■గుంటూరు కోరిటెపాడు పోస్ట్‌ఆఫీస్‌వెనుక KV రెసిడెన్సీ నందు 1080SFT-2BHK Flats అమ్మకమునకు కలవు. ఈస్ట్ ఫేసింగ్, మంచినీరు, హైక్వాలిటీ మెటీరియల్స్, కార్‌పార్కింగ్✆9441661279 [G-676347]

■గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250Sft గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగినది. Bank లోన్ సౌకర్యం మరియు తియ్యని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ అండ్ డెవలపర్స్. Ph: 9346441024 [G-662]

■గుంటూరు విద్యానగర్ 1వ లైను Exten వైశ్యా బ్యాంక్ కాలని 3వ లైన్‌లో నూతన Super లగ్జరి 3BHK 3FLATS (2112) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకమునకు కలదు. Ph: 77026 88899 [G-682]

PLOT FOR SALE

■గుంటూరు జిల్లా పిడుగురాళ్ళకు దగ్గరలో కాలనీకి ఆనుకొని 200 చ॥గ॥ (4సెంట్లు) 1 లక్ష 70 వేలు మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: 9966430025 [G-676055]

■నరసరావుపేట-కోటప్పకొండ మిన్నెకల్లు దగ్గర ఓపెన్ ప్లాట్లు & 133గ॥గ॥లో 30x40 కొలతలతో ఇంటి నిర్మాణాలు JNTU రాకతో అద్దె నివాసాలకుడిమాండ్.కొనదలచినవారు.6281102449 [G-161]

TOLET COMMERCIAL

■గుంటూరు అరండల్‌పేట 17/1 శివ థియోటర్ ఆనుకొని 1200 Sft. గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 94402 61789 [G-516]

LEASE WANTED

■స్పోర్ట్స్ అకాడమి నిమిత్తము పలకలూరు రోడ్డు రింగ్‌రోడ్డు, అమరావతి రోడ్డు పరిసర ప్రాంతములలో 4ఎకరములు లీజుకు కావలెను. సంప్రదించండి. 99485 25695, 91007 71634 [G-676418]

SERVICES

■Sintexవారి అధరైజ్డ్అవుట్‌లెట్ ఇప్పుడు మన గుంటూరు పట్నంబజార్ నందు అత్యుత్తమ నాణ్యత గల PVC డోర్స్ అతి తక్కువ ధరకే లభించును✆7288081597 [G-676344]

BUSINESS OFFER

■వయస్సుతో నిమిత్తం లేని ఎటువంటి పెట్టుబడి లేని బిజినెస్ చేయాలన్న ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి సువర్ణ అవకాశం. సంప్ర॥ 7989688520 [G-623]

■నిరుద్యోగులకు, గృహిణులకు, వ్యాపారులకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లకు వారం వారం అత్యధిక ఆదాయం తీసుకునే అద్భుత అవకాశం. 91002 28505, 93980 72595 [G-613649]

■మా సంస్థలో (Foxy Pvt Ltd) రూ. 1600ల విలువ గల FMCG ప్రొడక్ట్ కొనుగోలు చేయు వారికి వారం, వారం ఆదాయం వచ్చే పథకం కలదు. స్త్రీలకు ప్రాధాన్యం. ✆ 9391713133 [B-595850]

■మైనపు వత్తులు తయారు చేసి రోజు అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V- 688774]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకులు మేమే ఇస్తాం...కొంటాం... నో చార్జెస్. శాంతి క్యాండిల్స్. సంప్ర: 7550180671, 7550180681. [K-595130]

CHANGE OF NAME

■గుడిపాటి సాల్మన్‌రాజు (పాతపేరు), తండ్రి: గుడిపాటి కోటేశ్వరరావు (పాతపేరు), నివాసము: డి.నం. 11-238, ఆర్-5 వైన్స్‌ప్రక్కన, పట్టాభిపురం మెయిన్ రోడ్, గుంటూరు-6. నా యొక్క పేరును గుడిపాటి సాల్మన్‌రాజురెడ్డి (కొత్తపేరు), తండ్రి: గుడిపాటి కోటేశ్వర రావురెడ్డి (కొత్తపేరుగా) మార్చుకున్నాను. కనుక మార్పు చేసిన గుడిపాటి సాల్మన్‌రాజురెడ్డి (కొత్తపేరు) పేరును ఇక మీదట అన్ని అవరణాత్మక అవసరాల కోసం ఉపయోగించుకుంటాను. [G-2004]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095 615131 [G-676396]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర॥ ✆ 95813 29448. [B-699562]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699567]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్టుకూపన్ ద్వారా బహుమతులు గెలవ్వ. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

HEALTH CARE

ఆయుర్వేదం

■శృంగార సమస్య శీఘ్రస్కలనం వలువని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-684406]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

WANTED

■మెడికల్ షాపులో (గుంటూరులోని 7Hills ఫార్మసీ నందు) పనిచేయుటకు Experiance గల male/female స్టాఫ్ కావలెను. జీతం: 10000ఆపైన✆8019974567,9948126425 [G-676346]

■వెంకటేశ్వర జాబ్ కన్సల్టెన్సీ! Pvt/Govt జాబ్స్ కలవు. కాంట్రాక్ట్ బేసిక్ జాబ్స్ కూడా ఇప్పించగలము. అర్హత:10th-PG, Age:18-34సం.టైమింగ్స్9:30-5:30PM✆8790809895 [G-676331]

■గుంటూరు సిటిలోని పాన్‌కార్డ్ సెంటర్ నందు పనిచేయుటకు హైస్పీడ్ ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన లేడీ అభ్యర్థులు కావలెను. ✆7032719106 [G-676724]

■తెనాలిలోని ప్రముఖ పెయింట్స్ & ఎలక్ట్రానిక్ షాపులో పనిచేయుటకు గుమస్తా కావలెను. చదువుఉన్నా లేకున్నా పర్వాలేదు ఆసక్తి గల యువకులు సంప్ర: 99633 96736 [G-696642]

■తెనాలిలోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు యువకులు కావలెను. అర్హత: MBA ఆకర్షణీయమైన జీతం వెంటనే సంప్రదించండి. 9963551960 [G-696643]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు ఉచితభోజనవసతి.అర్హత:10th ఆపైన. వయస్సు: 18-30సం॥ ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్ర: 8142282564, 8125894085 [G-676053]

■M.B.A, B.Tech, డిగ్రీ, నర్సింగ్ మొ॥ వారికి గుంటూరులో గ్లోబల్ ఎక్స్‌పెన్షన్ కంపెనీలో P/T, F/T అవకాశాలు కలవు. Cell: 70130 12929, 70325 36122 [G-1310]

■క్రొత్తగా ప్రారంభించిన మా బ్రాంచి ఆఫీసు నందు పార్ట్‌టైమ్ (2 hrs), ఫుల్ టైమ్ (5 hrs) అవకాశాలు కలవు. అర్హత: 10th to PG. Ph: 95815 86684, 84650 47338 [G-1311]

■బాపట్ల నందు గల PACE సంస్థ నందు పని చేయుటకు PRO's కావలెను. పిడుగురాళ్ళ- వినుకొండ వారికి ప్రాధాన్యత. Q:ఇంటర్ ఆపైన. వ: 18-30సం॥ఆకర్షణీయమైన జీతం. 9059944314 [G-676054]

■కావలెను. క్రొత్తగా Open చేసిన మా ఆఫీసు నందు 25 అవకాశాలు కలవు. Q: Any Degree Pass (or) Fail. Ph: 7893915890, 8500119285 [G-1312]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్ (34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■గుంటూరులో పనిచేయుటకు లేడిటెలికాలర్స్ కన్సల్టేషన్‌కు 40Nos కావలెను. అ:10th-డిగ్రీ, T:9:30AM - 5:30PM నోటార్గెట్స్ + స్పాట్ జాయినింగ్ ✆8297826966, 9160338259 [G-676299]

■చిలకలూరిపేట TVS Showroom నందు పని చేయుటకు ఆసక్తి గల యువకులు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సేల్స్ పరంగా ఇన్‌సెంటివ్. 90591 95027 [G-618194]

■ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీకి మీ ఇంటి వద్దనే పార్ట్‌టైం పోస్టల్ కవర్ల పై అడ్రస్ వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వారం పేమెంట్స్. సంప్ర: రాజు. Ph: 99516 09949 [G-676337]

■కాల్ సెంటర్‌లో కస్టమర్ కేర్ జాబ్స్ Age:19-30, Qul:ఇంటర్-PG జీతం: 9000p/m స్త్రీ/పురుషులు కావలెను. సంప్రదించండి. 97049 60166 [G-676420]

■ప్రముఖ సెక్యూరిటి సంస్థ నందు గుంటూరు కాకుమాను,బోయపాలెం మంగళగిరి ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్‌ఆఫీసర్,సూపర్‌వైజర్స్, సెక్యూరిటిగార్డ్స్ స్త్రీ/పు॥లు కావలెను. 87900 88786 [G-676340]


■మా హాస్పిటల్ నందు పనిచేయుటకు గార్డ్స్ పురుషులు/ స్త్రీలు, వార్డ్‌బాయిస్, OT టెక్నీషియన్స్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont: 94403 22231, 9100071370 [G-676421]

■వెంటనే కావలెను. రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ITI ఎలక్ట్రికల్ అ: 7th-PG. Ph: 79939 76590 [G-676398]

■గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్ బంక్ నందు సూపర్ వైజర్స్, పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. సంప్ర ✆8555914339, 7799689889 [G-676343]

■గుంటూరు సిటీలోని విన్నీస్ బ్యూటీ పార్లర్ నందు పనిచేయుటకు అనుభవం గల బ్యూటీషియన్స్ M/F కావలెను. ✆8500188841, 8500920472 [G-676721]

■Wanted Girls aged 18-24Y to work as sales girls in a jeweller shop. Uttam jewellers, fruit market, main road,lalapet,Guntur✆9700311201 [G-676722]



■పేరేచర్ల KP డిజైనర్ టైల్స్‌లో పనిచేయుటకు ఆఫీస్ ఇన్‌చార్జ్ (F) మ్యారీడ్ కావలెను. అర్హత: Tally ERP 9, అకౌంట్స్ నాలెడ్జ్, డిగ్రీ సంప్ర॥ 97013 15551, 81061 55551 [G-676718]

■గుంటూరు జిల్లాలో క్రొత్త బ్రాంచ్ ఆఫీసులో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ, యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18-26 నోఫీ, రూం ఫ్రీ 9100701588, 9704142164 [T-0890796]

■ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■అతితక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి, కొత్త రికార్డ్స్ రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. ✆ 7702965741. [T-2611]

■అనంతపురం జిల్లాలో ప్రముఖ రెస్టారెంట్ / హోటల్‌లో పనిచేయుటకు వంట మాస్టర్లు, స్టాల్ బాయ్స్ కావలెను. రూమ్ + వసతి సౌకర్యం కలదు. 9441143515, 9885149928. [A-303]

■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥కు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■ప్రముఖ SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లొమా P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 91774 09496 [R-857699]

■విజయవాడలోని ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్ సంస్థకు 1) సేల్స్ ఇంజనీర్స్, 2) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మెషినరీ ప్రొడక్ట్స్ మార్కెటింగ్‌లో తగిన అనుభవం కలిగిన వారు వెంటనే సంప్ర : ✆ 98481 13083, email : coastguru@gmail.com [B-2262]

■Idea Cellular Ltd Postpaid డిస్ట్రిబ్యూటర్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా డీలర్స్, సబ్ డీలర్స్, మా. ఎగ్జిక్యూటివ్స్, ఫ్రీ లాన్సర్స్ కావలెను. నో ఇన్వెస్ట్‌మెంట్, Only Income. ✆ 7207667207. [B-699653]

■రేపల్లె మరియు గుంటూరులోని ప్రముఖ థియేటర్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్ కీపింగ్ లేడీస్ & బాయ్స్ కావలెను. ✆ 9533564666, 9010317787. [B-699655]

■పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■TV 24x7 న్యూస్ ఛానల్‌లో పని చేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Qly: ఇంటర్/ డిగ్రీ, జీతం: 18,000/-. ఫోన్: 9553009758, 9676452995. [H-684217]

■కంప్యూటర్ టైపింగ్ వర్క్ MS Words లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp @gmail.com ఫోన్:7416729856. [H-684456]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జీవామృతంతో భూమి సారవంతం

- జీవామృతం, బీజామృతం, ఆచ్ఛాదన, నీటి యాజమాన్యం ప్రకృతి వ్యవసాయానికి రథ చక్రాలు
- ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్

సాక్షి, అమరావతి /అమరావతి బ్యూరో:

జీవామృ తం, బీజామృతం, ఆచ్ఛాదన (మల్చింగ్), నీటి యాజమాన్యం ప్రకృతి వ్యవసాయానికి నాలుగు రథ చక్రాలు అని ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ తెలిపారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న బైబిల్ మిషన్ ప్రాంగణంలో‘ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం’పై జరుగుతున్న రాష్ట్ర రైతు శిక్షణ సదస్సులో గురువారం ఐదో రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవామృతం ద్వారా భూమిలో సూక్ష్మజీవులు, వానపాములు ఇబ్బడిముబ్బడిగా వృద్ధి చెందుతాయన్నారు. రసాయన వ్యవసాయం వల్ల భూమిలోని సూక్ష్మ జీవరాశులు, సేంద్రియ పదార్థం నశించి పొలాలు చచ్చుబడిపోతాయని తెలిపారు. ఈ దశలో భూమిని తిరిగి సారవంతం చేయడానికి చక్కటి మార్గం జీవామృతం ఉపయోగించడమేనని పాలేకర్ స్పష్టం చేశారు. కాగా సదస్సు ప్రాంగణంలో రైతులకు ఉపయోగపడే పుస్తకాల స్టాల్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కాగా శిక్షణ కోసం వచ్చిన రైతులకు ఐదోరోజు కూడా తిప్పలు తప్పలేదు. ఉదయం క్యూలో గంటల తరబడి నిలబడినా టిఫిన్ దొరకక కొంతమంది రైతులు ఖాళీ కడుపులతోనే శిక్షణకు వెళ్లారు. ఆహారం, వసతిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు రైతులు వాపోయారు. శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ జయభారతి, డీడీలు రామలింగయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.


హాజరైన రైతులు


జీవామృతంపై అవగాహన కల్పిస్తున్న పాలేకర్

రైతుల్ని గందరగోళపర్చకండి!

రైతు శిక్షణ సదస్సులో సుభాష్ పాలేకర్ చెబుతున్న విషయాలపై పలు రైతు సంఘాలు గురువారం వేర్వేరు ప్రకటనల్లో అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ట్రాక్టర్లతో భూమిని దున్నడం వల్ల ప్రకృతికి నష్టం కలుగుతుందని పాలేకర్ చెప్పిన విషయాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. యాంత్రీకరణ, ఆధునికీకరణే ప్రస్తుత వ్యవసాయ సంక్షోభానికి పరిష్కార మార్గాలుగా చెబుతుంటే పాలేకర్ తీరు అందుకు విరుద్ధంగా ఉందని, దీంతో రైతుల్లో గందరగోళం నెలకొంటుందన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో ట్రాక్టర్లతో సేద్యం వద్దంటే ఎలా అని ఆయా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కాగా ఈనెల 8న ముఖ్యమంత్రి సమక్షంలో పాలేకర్ వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించనున్నట్టు తెలిసింది. వ్యవసాయ రంగ ప్రభుత్వ సలహాదారు టి.విజయ్‌కుమార్ ఈ భేటీని ఏర్పాటు చేసినట్టు సమాచారం.

సులభంగా తయారు చేసుకోవచ్చు

ఏఎన్‌యూ: సూక్ష్మజీవుల అత్యుత్తమ సంవర్ధకమే జీవామృతమని ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ అన్నారు. ఏపీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం పాలేకర్ పలు అంశాలపై రైతులకు అవగాహన, శిక్షణ ఇచ్చారు. జీవామృతం తయారీలో గో, ఎద్దు మూత్రాలను, ఆవు పేడను ఉపయోగించాలని సూచించారు. ఒక దేశీ ఎద్దు రోజుకు 13 కేజీల పేడనిస్తుందని నీరు, గోమూత్రం, ఆవు పేడ, బెల్లం మిశ్రమంతో దీనిని తయారు చేయవచ్చన్నారు. జీవామృతంలో ఉపయోగించే ఆవుపేడ ఎంత తాజాగా ఉంటే అంత ప్రయోజనమని తెలిపారు. ప్రకృతి సిద్ధంగా పెరిగిన మేత మేసే ఆవులు మూత్రం అయితే మరీ మంచిదని పేర్కొన్నారు. పాలు ఎక్కువగా ఇచ్చే ఆవులకంటే తక్కువగా ఇచ్చే ఆవుల మూత్రాలు జీవామృతం తయారీకి ఎంతో మంచిదన్నారు. ఆవుపేడ కూడా మంచి ఉత్పాదకంగా ఉపయోగపడుతుందన్నారు. 10 కేజీల ఆవుపేడ ఒక ఎకరానికి సరిపోతుందని తెలిపారు. నెలకు ఒకసారి 1ఎకరంలో 1కేజీ ఆవుపేడ వేయటం ద్వారా ముప్పై లక్షల కోట్ల సూక్ష్మజీవులను మన పొలంలోకి ప్రవేశ పెట్టినవాళ్ళమవుతారని చెప్పారు.

సాగు పద్ధతులను పరిశీలిద్దామని..



ప్రకృతి వ్యవసాయం ప్రయోజనకరమని తెలుసుకుని దానిని ఎలా సాగు చేయాలి, వాటి వల్ల ప్రయోజనాలు ఏంటి అనే అంశాలు తెలుసుకోవటానికి ఈ సదస్సుకు వచ్చా. తక్కువ నీళ్లతో ఎక్కువ పంట పండించవచ్చని చెబుతున్నారు. దీనివల్ల ఎంతో ఉపయోగం కలుగుతుంది. ప్రకృతి ఎరువులు వాడితే భూమికి పంటకు ఎంతో ఉపయోగమనే విషయం తెలుసుకున్నా.

– కె.భాస్కరరెడ్డి, భాగోలు, నెల్లూరు జిల్లా

రసాయన సాగు కన్నా అధిక దిగుబడి



ప్రకృతి వ్యవసాయం ఎంతో ప్రయోజనకరం. రసాయన, సేంద్రీయ వ్యవసాయం కన్నా ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు. నాలుగేళ్ల నుంచి కూరగాయలతోపాటు పలు రకాల పంటలు పండిస్తున్నా. జీవామృతం, పప్పుదినుసుల పొడి వాడటం వల్ల పంటల్లో అనేక రకాల ప్రయోజనాలు కలుగుతున్నాయి.

– పి.జగదీష్, దుద్దికల్లు, విజయనగరం జిల్లా

ఖర్చు తక్కువ.. ప్రయోజనం ఎక్కువ



ప్రకృతి వ్యవసాయ వల్ల తక్కువ ఖర్చు, అధిక ప్రయోజ నం కలుగుతుంది. ఇతర పద్ధతుల్లో ఎరువులకు రెండు వేలు ఖ ర్చు చేయాల్సివస్తే, ఈ పద్ధతిలో వెయ్యిరూపాయల లోపే ఖ ర్చు అవుతుంది. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేను రెం డేళ్ల నుంచి 7 ఎకరాల విస్తీర్ణంలో పత్తి, వేరుసెనగ, జొ న్న తదితర పంటలు పండించా. ఉత్తమ ఫలితాలను చూశా.

– నాగరాజు, ఉయ్యాలవాడ, కర్నూలు జిల్లా

రేపల్లె-విజయవాడ కరకట్ట సర్వీసు ప్రారంభం


సర్వీసును ప్రారంభిస్తున్న డీఎం జె.నాగేశ్వరరావు

రేపల్లె: రేపల్లె–విజయవాడ కరకట్ట సర్వీసు ప్రారంభించినట్లు డీఎం జె.నాగేశ్వరరావు చెప్పారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ఆయన సర్వీసును ప్రారంభించి మాట్లాడారు. కృష్ణానది కరకట్ట సర్వీసుతో విజయవాడకు సమయంతోపాటు సొమ్ము ఆదా అవుతుందన్నారు. రేపల్లె నుంచి పెనుమూడి, వెల్లటూరు, కొల్లూరు నుంచి కరకట్ట మీదుగా ఈపూరు, కొల్లిపర, మున్నంగి, గొడవర్రు, పాతూరు మీదుగా విజయవాడ కనకదుర్గ బ్యారేజి వద్ద మణిపాల్ హాస్పటల్ మీదుగా విజయవాడ బస్టాండ్‌కు వెళ్తుందన్నారు. రేపల్లె–విజయవాడ 2.15 గంటల సమయం పడుతుందన్నారు. రేపల్లె నుంచి ఉదయం 5.20, 10.45, సాయంత్రం 4 గంటలకు మూడు సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా విజయవాడ నుంచి ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు, సాయంత్రం 6.40గంటలకు సర్వీసులు నడుపుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నర కిలోల కణితి తొలగింపు


కడుపులో నుంచి తొలగించిన గడ్డ

గుంటూరు మెడికల్: మహిళ కడుపులో ఉన్న నాలుగున్నర కిలోల కణితిని వైద్యులు తొలగించారు. ఈ నెల 2 తేదీన శస్త్రచికిత్స చేసి దానిని తొలగించినట్టు ఓమేగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం.జి.నాగకిషోర్ చెప్పారు. గురువారం గుంటూరులోని ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లా యద్దనపూడికి చెందిన 51 ఏళ్ళ స్త్రీకి కడుపు ఉబ్బరం, ఆయాసంగా ఉండి రెండు వారాల క్రితం తమ ఆస్పత్రికి వచ్చినట్లు చెప్పారు. వైద్య పరీక్షలు చేసి కడుపులో నాలుగున్నర కిలోల బరువు ఉన్న గడ్డ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. గడ్డ పేగులకు వెనుక రక్తనాళాల మీదుగా ఉండి పేగులు, యూరినరీ బ్లాడర్, గర్భసంచి, మూత్రనాళాలు ఉబ్బినట్లు వెల్లడించారు. మూడున్నర గంటలపాటు క్లిష్టమైన ఆపరేషన్ చేసి విజయవంతం చేశామన్నారు. రిట్రో పెరిటోనియల్ ట్యూమర్లు చాలా అరుదైనవని, ఇవి రావటానికి ప్రత్యేకంగా ఏమీ కారణాలు ఉండవని పేర్కొన్నారు. గడ్డను తొలగించకపోతే ప్రాణాలు పోతాయని, సాధారణ ఆపరేషన్ చేసి తొలగించలేమని డాక్టర్ నాగకిషోర్ వెల్లడించారు.

ఉపాధ్యాయులకు దాహం..విద్యార్థులకు భారం


పాఠశాలకు సైకిల్‌పై మినరల్ వాటర్ క్యాన్‌ను తీసుకెళుతున్న విద్యార్థులు

ఉపాధ్యాయుల దాహం తీర్చడానికి విద్యార్థులు నీళ్లు మోసుకెళ్లాల్సిన దుస్థితి కొల్లూరు బాలురోన్నత పాఠశాలలో తలెత్తింది. పాఠశాలలో మంచినీటి అవసరాలు తీర్చడానికి వాటర్ ట్యాంక్ ఉండటంతోపాటు, మంచినీటి పంపులు ఉన్నప్పటికీ మినరల్ వాటర్‌కు అలవాటుపడిన ఉపాధ్యాయులు పుస్తకాలు పట్టాల్సిన విద్యార్థులతో వాటర్ క్యాన్లు తెప్పించుకోవడం విమర్శలకు తావిస్తోంది.

– కొల్లూరు

డిజిటల్ విధానంలో కోర్టు ప్రారంభం

- సబ్‌కోర్టు ఏర్పాటు ప్రతిపాదన పరిశీలిస్తాం
- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి.రామసుబ్రహ్మణియన్



కోర్టు భవనాన్ని డిజిటల్ విధానంలో ప్రారంభిస్తున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రామసుబ్రమణియన్


కోర్టు భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా అదనపు జడ్జీలు, న్యాయవాదులు

తిరువూరు/చిలకలపూడి(మచిలీపట్నం) : మారుమూలన ఉన్న తిరువూరు ప్రాంత కక్షిదారుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సబ్‌కోర్టు ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని హైకోర్టు న్యాయమూర్తి, కృష్ణా జిల్లా పోర్టుపోలియో జడ్జి వి. రామసుబ్రమణియన్ తెలిపారు. రూ.26 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా డిజిటల్ విధానంలో గురువారం ఆయన ప్రారంభించారు. న్యాయమూర్తి రామసుబ్రమణియన్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని న్యాయశాఖలో వినియోగించుకుని త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి వై.లక్ష్మణరావు, అదనపు జిల్లా జడ్జీలు వెంకటేశ్వర ప్రసాద్, వేణుగోపాలరావు, తిరువూరు, అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిలు రాజు, అమరేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజవరపు శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1: m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1: m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB\Rightarrow\frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore(5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



$\Rightarrow 3x+2 = 20 \Rightarrow x = 6$

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

$\Rightarrow 3y–5 = –8 \Rightarrow 3y = –8+5 \Rightarrow y = –1.$

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్.

డీఎస్సీ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ
2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు
2) బద్దె పురుగులు 3) వానపాములు
4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్
3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా
3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి
3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్
3) జాన్‌రే 4) హుకర్

9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం
2) పుష్ప లక్షణం 3) ఆవాసం
4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం
3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి
3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట
2) మొలస్కా 3) అనెలిడ
4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా
3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758
3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె
3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్
3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ
3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హర్వే, ఫలాడే
4) మాల్ఫిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి
3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి
3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్
3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర
3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



పాపం పసివాళ్లు..!

పేదరికం, అవగాహనా లోపం.. చిన్నారుల పాలిట శాపాలవుతున్నాయి. రాజధాని ప్రాంతంలో పసి మొగ్గలు పలు రుగ్మతలతో సతమతమవుతున్నారు. అమ్మ పొత్తిళ్లలోనే వారు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. అనేక లోపాలు, వ్యాధులతో పోరాటం చేయాల్సి వస్తోంది. అమరావతిలో ఆరోగ్యం ఉందని గొప్పలు చెప్పకునే ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేయడంతో అనారోగ్యం తాండవిస్తోంది. అన్ని అంశాల్లో ముందున్నామంటూ ఉన్నతాధికారులు చెప్పకుంటున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం ప్రమాద ఘంటికలు మోగుతున్నాయనే దానికి వైద్య, ఆరోగ్య శాఖ గణాంకాలే తార్కాణంగా చూపవచ్చు.

వైద్య, ఆరోగ్య శాఖ గణాంకాలు ఇలా..

	గుంటూరు	కృష్ణా
పుట్టుకతో వైకల్యం	775	229
శారీరక లోపాలు	1,815	118
చిన్నారుల్లో వచ్చే వ్యాధులు	2,437	1,846
పెరుగుదలలో లోపం	2,870	662

సాక్షి, అమరావతి బ్యూరో : రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పసికందుల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. పేదరికం, అవగాహన లేక సరైన పోషక విలువలు ఉన్న ఆహారం, సకాలంలో వైద్య సేవలు గర్భిణులకు అందడం లేదు. దీంతో అమ్మ కడుపులోనే బిడ్డలు వివిధ రుగ్మతలకు లోనయి పలు లోపాలతోనే బాహ్య ప్రపంచంలోకి అడుగు పెడుతున్నారు. ఇటీవల వైద్య, ఆరోగ్య శాఖ సర్వే చూస్తే చిన్నారుల ఆరోగ్యం గాలిలో దీపంలా మారిందన్న సంకేతాలు విన్పిస్తున్నాయి.

- కృష్ణా , గుంటూరు జిల్లాల చిన్నారుల్లో విజృంభిస్తున్న వ్యాధులు
- లక్ష మందిలో వెయ్యి మందికి పుట్టుకతోనే లోపాలు
- పౌష్టికాహార లోపం వల్లే ఈ దుస్థితి
- రాజధాని ప్రాంతంలో మోగుతున్న ప్రమాద ఘంటికలు
- వైద్య, ఆరోగ్య శాఖ సర్వేలో వెల్లడైన వాస్తవాలు





ఆందోళనకరం..

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో చిన్నారుల ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. కృష్ణా జిల్లాలో లక్ష మంది పసి కందుల్లో 2,855 మందికి వివిధ లోపాలు, వైకల్యం, వ్యాధులు, పెరుగుదల లోపాలు (4 డీఎస్) ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ గుర్తించింది. అందులో 2,834 మంది చిన్నారులకు వైద్య సేవలు అందించినట్లు చూపుతున్నారు. అలాగే, గుంటూరు జిల్లాలో 7,897 మంది పసి మొగ్గలు వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలోనే గుంటూరు జిల్లా రెండో స్థానంలో ఉంది.

క్షేత్రస్థాయిలో అందని పథకాలు..

ప్రభుత్వ పథకాల అమలులో చిత్తశుద్ధి లోపిస్తోంది. క్షేత్రస్థాయిలో అవగాహన లేకపోవడంతోపాటు అమలు తీరు సక్రమంగా లేనందున లబ్ధిదారులు ఉపయోగించుకోవటం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నారు. కానీ పోషక విలువలు లేని ఆహారమే అందుతుండడంతో గర్భిణులు నిరాసక్తి చూపుతున్నారు. రేషన్ బియ్యంతో పాటు నీళ్ల చారు, సైజు తగ్గిన గుడ్డును తినలేక మానుకుంటున్నారు. దాంతో పాటు దూర ప్రాంతాల్లో ఉండే కేంద్రాలకు వెళ్లలేక ఊరుకుంటున్నారు.

దీనికి తోడు పేదరికంలో ఉండడంతో ఒక్క పూట కూడా పోషకాహారం తినలేక రక్తహీనతకు గురవుతున్నారు. ఫలితంగా పుట్టే బిడ్డలను అనేక లోపాలు చుట్టుముట్టేస్తున్నాయి. గర్భిణులలో సరైన పోషకాహారం తినాలన్న అవగాహన కల్పించేందుకు అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదు. స్థానిక అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నప్పటికీ వారిని ఇతరత్రా పనులకు ఉపయోగించుకుంటున్నారు. దీనివల్ల అనుకున్న లక్ష్యం నేరవేరక నీరుగారిపోతోంది.

గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు స్కౌట్స్, గైడ్స్ ఎంపిక

గుంటూరు ఎడ్యుకేషన్ : ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తరపున మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొనే విద్యార్థుల ఎంపిక ప్రక్రియను గురువారం నిర్వహించారు. కన్నావారితోటలోని జిల్లా స్కౌట్స్, గైడ్స్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైన 16 మంది విద్యార్థులను జిల్లా విద్యా శాఖాధికారి రావుల గంగాభవానీ అభినందించారు. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందడంతో పాటు లౌకికతత్వం పెంపొందుతుందన్నారు. ఈ పరేడ్‌లో విద్యార్థులు నిబద్ధత, క్రమశిక్షణతో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డీఈవో సూచించారు. కార్యక్రమంలో స్కౌట్స్, గైడ్స్ ఏఎస్‌వోసీ పి.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వి.శివనాగిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎస్.మల్లేశ్వరి, ఎంపిక కమిటీ చైర్మన్ ఎం.నాగేశ్వరరావు, పీడీ శ్రీనివాసరావు, పీఈటీ ఎం.బ్రహ్మం, నరసరావుపేట గైడ్ కెప్టెన్ శాంతకుమారి పాల్గొని ఎంపిక ప్రక్రియ నిర్వహించారు.


మెషిన్‌లో పడి తెగిన కార్మికుడి మోచేయి

పేరేచర్లలోని సబ్బుల ప్లాంటులో ఘటన



పేరేచర్ల (తాడికొండ) : మెషిన్ వద్ద పని చేస్తుండగా ప్రమాదవశాత్తూ మోచేయి తెగిపడిన ఘటన గురువారం జోసిల్ కంపెనీలో చోటు చేసుకొంది. వివరాలిలా ఉన్నాయి. ఫిరంగిపురం శాంతిపేటకు చెందిన తెనాలి ఆనందరావు పదేళ్లుగా పేరేచర్ల సమీపంలోని జోసిల్ కంపెనీలోని సబ్బుల ప్లాంటు విభాగంలో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. అతడు గురువారం రెండో షిఫ్టులో పనికి వచ్చాడు. పని చేసే సమయంలో మెషిన్‌లో వస్త్రం పడటాన్ని గమనించి దాన్ని తీయబోతూ అందులో పడిపోయాడు. దాంతో అతని కుడిచేయి మోచేతి వరకు తెగిపడింది. కంపెనీలోనే ఉన్న వైద్యుడు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించాడు. అనంతరం కంపెనీ అధికారులు ఆనందరావును, తెగిపడిన మోచేయి భాగాన్ని కంపెనీ అంబులెన్సులో గుంటూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆనందరావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్



క్రీడా పోటీలకు సిద్ధమైన విజ్ఞాన్ వర్సిటీలోని క్రీడా ప్రాంగణం

చేబ్రోలు (పొన్నూరు) :

చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో రెండు రోజుల జాతీయస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమవుతాయని వీసీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ తెలిపారు.

తమ యూనివర్సిటీ ఈ ఏడాది విజ్ఞాన్ మహోత్సవ్‌ను వినూత్నంగా రెండు విడతలుగా నిర్వహిస్తోందని తెలిపారు. తొలి విడతగా క్రీడా పోటీలను శుక్ర, శనివారాల్లో, రెండో విడతగా సాంకేతిక, సాంస్కృతిక అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు రూ.25 లక్షలకు పైగా విలువైన నగదు బహుమతులను అందజేస్తామని చెప్పారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రమణారావు, విజయవాడ ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎం.భూపాల్‌రెడ్డి హాజరవుతున్నట్లు వెల్లడించారు. అలాగే, శనివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ఒలింపిక్ విజేత కరణం మల్లేశ్వరి పాల్గొననున్నట్లు తెలిపారు.

పశు సంపదతో పచ్చని శోభ

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి
- బండ లాగుడు పోటీల్లో సత్తా చాటిన కృష్ణా జిల్లా గిత్తలు

ప్రత్తిపాడు : పశు సంపదతో రైతు కుటుంబానికి పచ్చని శోభ వస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో నూతలపాటి పెదమస్తానమ్మ, గింజుపల్లి తిరపతమ్మ క్రీడా ప్రాంగణంలో గింజుపల్లి పెదబాపయ్య చౌదరి మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండలాగుడు ప్రదర్శన పోటీలను గురువారం రాత్రి ఆయన తిలకించారు. సబ్ జూనియర్స్ విభాగంలో ఈ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పశు ప్రదర్శనలను చూసేందుకు ఎంతగానో ఉత్సాహాన్ని కనబరుస్తారని.. అందుకే తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఎడ్ల పందేలు, ప్రదర్శలను ప్రోత్సహించానని తెలిపారు. పోటీలు ఎక్కడ జరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు మాట్లాడుతూ నాగరికతకు మారుపేరు ఒంగోలు జాతి గిత్తలన్నారు.

కుమ్మేసిన కృష్ణా గిత్తలు..

బుధవారం రాత్రి హోరాహోరీగా సాగిన వ్యవసాయ విభాగం బండ లాగుడు పోటీల్లో కృష్ణా జిల్లా గిత్తలు సత్తా చాటాయి. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల నుంచి 14 జతల ఎడ్లు పోటీల్లో పాల్గొన్నాయి. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన దేవభక్తుని సుబ్బారావు జత బండను 4,684 అడుగులు లాగి ప్రథమ స్థానాన్ని సాధించాయి. అలాగే, కృష్ణా జిల్లా ఘంటసాల మండలం ఘంటసాల గ్రామానికి చెందిన మేకా కృష్ణమోహన్ గిత్తలు బండను 4,346 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం ఉప్పుమాగులూరుకి చెందిన తనుబొద్దు రవిశంకర్‌రెడ్డి గిత్తలు బండను 3,893 అడుగులు లాగి తృతీయ స్థానం, ప్రకాశం జిల్లా మార్టూరుకి చెందిన పోపూరి శ్రీనివాసరావు గిత్తలు 3,626.11 అడుగులతో 4వ స్థానం, వైఎస్ఆర్ జిల్లా కలగపాడు మండలం తెల్లబాబు గ్రామానికి చెందిన వద్దెపోగు జయన్న గిత్తలు 3,565.4 అడుగులు లాగి 5వ స్థానంలో నిలిచాయి. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం ఘంటసాలకు చెందిన వేమూరి రాంబాబు (ఒక గిత్త) – నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి చెందిన చెరుకూరి వినోద్‌కుమార్ (ఒక గిత్త) జత 3,504.5 అడుగులు లాగి ఆరవ స్థానం, ప్రకాశం జిల్లా పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెంకు చెందిన కొనకంచి సుబ్బారావు గిత్తలు 3,266.8 అడుగులు లాగి ఏడవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. విజేతలకు మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే రావెల, గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయపాటి రంగారావు బహుమతులను అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే రావెల, మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

అనాథ బిడ్డకు ఆపన్నహస్తం

- చొరవచూపిన తహసీల్దార్
- గంట వ్యవధిలో రూ.30 వేల విరాళాల సేకరణ

బాపట్ల: జిల్లాలోని బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామం.. గురువారం జన్మభూమి సభ జరుగుతోంది. అక్కడే ముక్కుపచ్చలారని నాలుగేళ్ల బాలుడు పానుగంటి ఎలీషా అమ్మమ్మ ఒడిలో కూర్చుని ఆడుకుంటున్నాడు. ఆమె మాత్రం నేతలు చెబుతున్న ప్రసంగాలు ఎప్పుడు ముగుస్తాయా, తమ ఆకలి బాధలు ఎప్పుడు అధికారులకు చెప్పుకుందామా అని ఎదురుచూస్తోంది. ఇదే విషయాన్ని గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త సైకం మాధవికి చెప్పింది. వెంటనే ఆమె చొరవ తీసుకుని తహసీల్దార్ వల్లయ్య వద్దకు బాలుడ్ని, అతని అమ్మమ్మను తీసుకెళ్లింది. బాలుడి తల్లిదండ్రులు చనిపోయారని, తాను వృద్ధాప్యంలో ఉన్నానని, పూట గడవడాని కష్టమై పిల్లాడికీ కడుపు మాడ్చుతున్నానని అమ్మమ్మ సుబ్బులమ్మ కన్నీరు పెట్టుకుంది. పిల్లాడి పేరు తన రేషన్ కార్డులో ఎక్కించి పుణ్యం కట్టుకోండని రెండు చేతులు జోడించింది. చలించిపోయిన తహసీల్దార్ వల్లయ్య వెంటనే బాలుడికి తన వంతుగా వెయ్యి రూపాయల సాయం అందించారు. దాతలు మానవత్వంతో ముందుకు రావాలని వేదికపై నుంచి పిలుపునిచ్చారు. అంతే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మేము న్నామంటూ విరాళాలిచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామ సర్పంచ్ ముప్పలనేని నాగరాజు పిల్లాడి చదువుల ఖర్చులు భరిస్తానని భరోసా ఇచ్చారు. అందరి సహకారంతో ఒక్క గంట వ్యవధిలోనే 30 వేల రూపాయలు సమకూరాయి. అంతే ఒక్కసారిగా సభా ప్రాంగణమంతా గుండెల్లో తియ్యని అనుభూతి నింపుకుని హర్షధ్వానాలతో దద్దరిల్లింది. పిల్లాడి వంక చూస్తున్న అమ్మమ్మ కళ్లలో నీటి చెమ్మ జలజలరాలింది ఈ సారి పట్టలేని ఆనందంతో..




బాలుడికి నగదు అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త మాధవి, పక్కన తహసీల్దార్ వల్లయ్య, సర్పంచ్ నాగరాజు

కిడ్నీ చిట్టా.. అక్రమాల పుట్ట

- జిల్లాలో కిడ్నీ రాకెట్ కలకలం
- నకిలీ ఆధార్ కార్డు సృష్టించి కిడ్నీదానానికి యత్నం
- గుడ్డిగా అనుమతులిచ్చిన తహసీల్దార్, ఆర్డీఓ
- విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో నిబంధనలకు విరుద్ధంగా కిడ్నీ మార్పిడి

సాక్షి, గుంటూరు/నరసరావుపేట టౌన్ /గుంటూరు మెడికల్/లబ్బీపేట(విజయవాడ తూర్పు) : గుంటూరు జిల్లాలో గురువారం కిడ్నీ రాకెట్ కలకలం రేగింది. నకిలీ ఆధార్ కార్డుతో కిడ్నీ దానం చేసేందుకు సిద్ధమై పోలీసులకు పట్టుబడిన వైనం జిల్లాలోని నరసరావుపేట పట్టణంలో మూడు నెలలు ఆలస్యంగా వెలుగుచూసింది. ఆధార్ కార్డులో ఫొటో మార్చినప్పటికీ వీఆర్వో, తహసీల్దార్, ఆర్డీవోలు గుడ్డిగా అనుమతులు మంజూరు చేసేశారు. బార్ కోడింగ్ ఆధారంగా ఆధార్ కార్డును నకిలీదిగా గుర్తించి నరసరావుపేట వన్‌టౌన్ పోలీసులు తహసీల్దార్‌ను అప్రమత్తం చేయడంతో ఆమె జరిగిన తప్పును గుర్తించి నాలుక కరుచుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..

గుంటూరు చంద్రమౌళినగర్‌కు చెందిన చిగురుపాటి శివనాగేశ్వరరావు రెండేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ 2017 జులై 28న గుంటూరు నగరంలోని వేదాంత ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రి ఎండీ డాక్టర్ చింతా రామకృష్ణ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయాలని, కిడ్నీ దాతను చూసుకోవాలని సూచించారు. దుర్గి మండలం ముటుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రకుంట తండాకు చెందిన మూడావత్ వెంకటేశ్వర్లు నాయక్‌తో రోగి కుటుంబ సభ్యులు బేరం కుదుర్చుకున్నారు. అనంతరం నరసరావుపేటలో రావూరి రవి అనే వ్యక్తి ఆధార్ కార్డుపై వెంకటేశ్వర్లు నాయక్ ఫొటో మార్ఫింగ్ చేసి అక్టోబర్‌లో నరసరావుపేట తహసీల్దార్ విజయ జ్యోతికుమారిని కలిశారు. వీఆర్వో, తహసీల్దార్, ఆర్డీవో గుడ్డిగా అనుమతులు ఇచ్చేశారు. అనంతరం నరసరావుపేట వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు వెళ్లగా, ఆధార్ కార్డులో ఫొటో మార్చినట్టు పోలీసులు గుర్తించి తహసీల్దార్‌కు విషయాన్ని తెలిపారు. దీంతో కంగుతిన్న తహసీల్దార్, వెంకటేశ్వర్లు నాయక్‌ను పిలిచి విచారించడంతో బండారం బట్టబయలయింది. తనకు అప్పులు ఉన్నాయని, కిడ్నీ దానం చేస్తే రూ.4 లక్షలు ఇస్తామంటూ చెప్పడంతో అంగీకరించానని చెప్పి అక్కడ నుంచి నెమ్మదిగా జారుకున్నాడు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు నవంబర్ 20న పోలీసులు కేసు నమోదు చేసి వెంకటేశ్వర్లు నాయక్ కోసం గాలిస్తున్నారు.



రావూరి రవి పేరిట తయారు చేసిన నకిలీ ఆధార్ కార్డు



నవంబర్ 20న తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుతో నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ

నిబంధనలకు విరుద్ధంగానే ఆపరేషన్

కాగా, కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయాలంటే రోగి చేరిన ఆసుపత్రి ద్వారా గుంటూరు జీజీహెచ్‌లోని కమిటీకి దరఖాస్తు పంపించాల్సి ఉంటుంది. వేదాంత ఆస్పత్రి ద్వారా ఆపరేషన్‌కు అనుమతి వచ్చినప్పటికీ వారు రోగిని డిశ్చార్జ్ చేయడంతో విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రికి వెళ్లారు. ఆయుష్ వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్ చేసేశారు.

మాపై ఆరోపణలు నిరాధారం : వేదాంత ఆస్పత్రి ఎండీ



కిడ్నీ రాకెట్ కలకలంపై వేదాంత ఆసుపత్రి ఎండీ డాక్టర్ చింతా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ, శివనాగేశ్వరరావు అనే రోగికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ అవసరం కావడంతో వారు సమర్పించిన పత్రాలను పరిశీలించి ఆపరేషన్‌కు అనుమతివ్వాలని గుంటూరు జీజీహెచ్‌కు లేఖ రాశానని తెలిపారు. శివనాగేశ్వరరావు గుండె బలహీనంగా ఉండడంతో తమ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయకుండా గత నెల 21న ఆయన్ను డిశ్చార్జి చేశామని చెప్పారు.

అనుమతితోనే ట్రాన్స్‌ప్లాంట్ చేశాం

కిడ్నీ మార్పిడికి సంబంధించి గుంటూరు మెడికల్ బోర్డు నుంచి అనుమతి ఉండడం వల్లే శస్త్రచికిత్స నిర్వహించినట్లు ఆయుష్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కేఎల్‌వీ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎక్కడా నిబంధనలు అతిక్రమించలేదన్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు



శివనాగేశ్వరరావుకు ఆయుష్ ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని.. ఇది నిబంధనలకు విరుద్ధమని జీజీహెచ్ కిడ్నీ మార్పిడి అనుమతుల కమిటీ చైర్మన్ డా. రాజునాయుడు చెప్పారు. ఒక ఆసుపత్రి వారు తీసుకున్న అనుమతి పత్రంతో మరో ఆసుపత్రి వారు ఆపరేషన్ చేయకూడదన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయనన్నారు.

కేసు విచారణలో ఉంది



కిడ్నీమార్పిడి కోసం నకిలీ ఆధార్ కార్డు సమర్పించిన కేసులో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాం. నిందితుడు స్వగ్రామంలో లేనందున ఇతర ప్రాంతాల్లో అతని ఆచూకీ కోసం వెతుకున్నాం. పట్టుబడితే కిడ్నీ రాకెట్ వ్యవహారం కొలిక్కి వస్తుంది. ఈ వ్యవహారంలో రెవెన్యూ సిబ్బంది అవినీతికి పాల్పడి సహకరించారన్న సమాచారం మా వద్ద ఉంది. ఆ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నాం.

శివప్రసాద్, సీఐ

వీఆర్వో నివేదిక ఆధారంగా సర్టిఫికెట్ ఇచ్చా



గుంటూరు వేదాంత ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తమ బంధువుకి కిడ్నీ దానం చేసేందుకు అనుమతి కావాలని ధావూరి రవి పేరిట దరఖాస్తు అందింది. ప్రముఖ వ్యాపారవేత్త కపలవాయి విజయకుమార్ కూడా ఫోన్ చేసి ఆరోగ్యానికి సంబంధించి విషయం త్వరగా చేయాలని కోరారు. వీఆర్వో ఇచ్చిన నివేదిక ఆధారంగా అనుమతులు మంజూరు చేశా. అసలు విషయం తెలుసుకున్న తరువాత సర్టిఫికెట్ పొందిన వ్యక్తిని పిలిచి విచారించా. తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న కారణంగా అక్రమ మార్గంలో కిడ్నీ ఇచ్చేందుకు పూనుకున్నట్లు చెప్పాడు. ఆఫీసు బయట వేచి ఉండాలని చెప్పగా అతను పరారయ్యాడు.

సీహెచ్ విజయజ్యోతి కుమారి, తహసీల్దార్, నరసరావుపేట

ఎందుకోసం?



సాక్షి,విజయవాడ/ఇంద్రకీలాద్రి: దుర్గగుడిలో తాంత్రిక పూజల వ్యవహారం ముదిరిపాకాన పడుతోంది. మంత్రి నారా లోకేష్ కోసం చేసిన పూజ సజావుగా సాగిపోతే మరుసటి రోజు రాజరాజేశ్వరీదేవిగా అమ్మవారిని అలంకరించి శాంతి పూజలు చేయాలని భావించారు. అయితే, తొలిరోజే కథ అడ్డం తిరగడంతో రెండోరోజు పూజలు చేయడానికి అర్చకులు నిరాకరించారు.

రాజరాజేశ్వరీదేవి కోసం చెరుకు గడలు సిద్ధం

గతనెల 26వ తేదీ రాత్రి అమ్మవారిని మహిషాసురమర్దనీదేవిగా అలంకరించి తాంత్రిక పూజలు నిర్వహించారు. దసరా శరనవరాత్రుల్లో తొమ్మిదో రోజైన నవమిన అమ్మవారిని అలా అలంకరిస్తారు. ఉగ్రరూపంలో ఉన్న అమ్మవారిని పూజించాక విజయదశమి రోజు శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. తాంత్రిక పూజలు జరిగాక ఏ వివాదం రాకపోతే మరుసటి రోజు రాత్రి రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి పూజలు చేయించేందుకు దేవస్థానంలో ఏర్పాట్లుచేశారు. రాజరాజేశ్వరీదేవి అలంకారంలో అమ్మవారు ఒక చేతిలో చెరుకుగడతో చిరునవ్వులు చిందిస్తూ దర్శనమిస్తుంది. ఈ అలంకారం కోసం చెరుకుగడలు కూడా దేవస్థానం అధికారులు తెప్పించారు. అయితే, పూజలు జరిగిన రోజు రాత్రి వివాదం జరగడంతో మరుసటిరోజు రాత్రి రాజరాజేశ్వరీదేవిగా అలంకరించేందుకు అర్చకులు నిరాకరించినట్లు అర్చక వర్గాలు చెబుతున్నాయి.

గతంలో జరిగిన పూజలపైనా అనుమానాలు

దుర్గగుడిలో ఖడ్గమాల, శ్రీచక్రనావర్చాన, శాంతికల్యాణం, చండీహోమం నిర్వహిస్తుంటారు. అయితే, ఇవికాకుండా ఏడాది కాలంగా దుర్గగుడిలో జరిగిన వివిధ పూజలు మంత్రి లోకేష్ ప్రయోజనం కోసమే చేయించినట్లు తెలిసింది. ఆయన ఎమ్మెల్సీ అయినప్పటి నుంచి ఈ పూజలు జరగాయని ఆలయ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్‌లో ఘాట్‌రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయానికి సమీపంలో హోమాలు చేయించారు. ఘాట్ రోడ్డు మూసి ఉన్నా కావాలనే అక్కడ హోమాలు చేయించారని, దీనికి లక్షలాది రూపాయలు దేవస్థాన సొమ్ము ఖర్చు చేశారని అప్పట్లో భారీగా దుమారం రేగింది. గతనెల జరిగిన మృత్యుంజయ హోమం ఎవరి కోసం చేశారనే దానిపై ఆలయ అర్చకుల నుంచి కచ్చితమైన సమాచారం లేదు. చేసింది మృత్యుంజయ హోమమని ఈవో చెబుతున్నా ఇంకా మరికొన్ని ఇతర హోమాలు జరిగినట్లు సమాచారం. అలాగే, గత ఏడాది, ఈ ఏడాది కార్తీకమాసంలో రోజూ ఒక దేవుడుకు సంబంధించిన బొమ్మలు వేసి యంత్ర పూజలు చేశారు. నెల రోజుల పాటు జరిగే యంత్ర పూజల వల్ల ఎవరికి ఏం ప్రయోజనం అనే దానిపై ఆలయ వైదిక కమిటీ నుంచి సరైన సమాధానం లేదు. కొత్తకొత్త పూజలను ప్రవేశపెట్టి వాటిని చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లినప్పటికీ ఏవిధమైన విచారణలు జరగకపోవడం వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని అంటున్నారు.

సమగ్ర విచారణ జరిగితే..

ఏడాదికాలంగా దేవస్థానంలో జరుగుతున్న వివిధ పూజలపై సమగ్ర విచారణ జరిగితే అనేక వాస్తవాలు బయటకు వస్తాయని ఆగమ పండితులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని పూజల్లో కనీసం భక్తులను కూడా భాగస్వామ్యం చేయకుండా లక్షలు ఖర్చు చేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

బంతి సాగు... మెలకువలు పాటిస్తే లాభాల గుబాళింపు

ముప్పాళ్ళ:

బంతిపూల సాగులో మెలకువలు పాటిస్తే మంచి ఆదాయం వస్తుందని, అన్ని ప్రాంతాల్లోను బంతిని సులువుగా అన్ని కాలాల్లోను సాగు చేసుకోవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. దీనిలో ఆకర్షణీయమైన రంగులు, సైజు, ఆకారాలతో పాటు ఎక్కువ కాలం నిల్వ ఉండే స్వభావం ఉన్నందు వల్ల వ్యాపార పరంగా మంచి గిరాకీ ఉంటుందని మండల వ్యవసాయాధికారి ఆర్.సుజాత వివరిస్తున్నారు. బంతి పూలకు మార్కెట్‌లో గిరాకీని బట్టి సాగు చేసుకుంటే లాభదాయకమని, ముఖ్యంగా మెలకువలు పాటించాలని సూచిస్తున్నారు.



మాదల గ్రామ సమీపంలో సాగు చేసిన బంతిపూల సాగు, (ఇన్‌సెట్‌లో) ఆర్.సుజాత

బంతి లో రకాలు : బంతిలో వాణిజ్యపరంగా పెంచడానికి రెండు రకాలున్నాయి.

ఆఫ్రికన్ మేరీగోల్డ్: ఈ జాతి ఎత్తుగా పెరిగి అతి పెద్ద సైజు పూలు వస్తాయి. దీనిలో ఆఫ్రికన్ జెయింట్, ఆరెంజ్ డబుల్, ఆఫ్రికన్ ఎల్లో జెయింట్ డబుల్, క్రాక్‌జాక్, గోల్డెన్ ఏజ్ రకాలు అనువైనవి.

ఫ్రెంచి మేరీగోల్డ్: ఈ జాతి పూలకుండీల్లో పెంచే పొట్టి రకాలు. దీనిలో రెడ్‌బ్రోకేడ్, రెస్పిన్‌రెడ్, బట్టర్‌స్కాట్, వాలెన్షియా రకాలు అనువైనవి.

నేలలు: తేలికపాటి సారవంతమైన నేలలు అనుకూలం.బంతిని మిరప, పత్తి పంటల్లో రక్షక పంటగా కూడా సాళ్లలో పెంచుకోవచ్చు.

వాతావరణం: మన రాష్ట్ర వాతావరణ పరిస్థితులు బంతిసాగుకు అనుకూలం. జూలై మధ్యకాలం నుంచి ఫిబ్రవరి మొదటివారం వరకు నాటితే మార్కెట్‌కు పూల సరఫరా సెప్టెంబరు నుంచి ఏప్రిల్ వరకు చేయవచ్చు. గాలిలో తేమ అధికంగా ఉండే కోస్తా తీర ప్రాంతాల్లో వాణిజ్యపంటగా వేసవిలో సాగుకు వీలుంటుంది.

నారుమళ్ళు: ఎకరం పొలంలో నాటేందుకు 600–800 గ్రాముల విత్తనంతో పెంచిన నారు కావాలి.ఎత్తు నారుమళ్లు చేసుకొని విత్తనాన్ని సాళ్లలో నాటుకుంటే మొక్కల మధ్య దూరం సమంగా ఉంటుంది.నారు మొక్కలు ఏపుగా పెరుగుతాయి. దీనివల్ల కలుపు మొక్కలు, చీడపీడల నివారణ కూడా వీలవుతుంది. విత్తిన 5–7 రోజుల్లో మొలకలొస్తాయి.

విత్తే సమయం

వర్షాకాలం పంటకు జూన్ నుంచి ఆగస్టు మాసాల్లో విత్తుకోవచ్చు.

నాటే దూరం/విధానం

15–20 రోజుల వయస్సు లేదా 3–4 ఆకులు వచ్చిన మొక్కలను 45–25 సెం.మీ దూరంలో నాటితే మొక్కల సాంద్రత ఎక్కువగా ఉండి పూల దిగుబడి పెరుగుతుంది. నాటిన తర్వాత పల్చగా నీరు పెట్టుకోవాలి.

ఎరువులు: ఆఖరి దుక్కిలో 20 కిలోల నత్రజని, భాస్వరం, 35 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వేయాలి. మొక్కలు నాటిన 60 రోజుల వరకు శాస్త్రీయంగా పెరిగే దశలో ఉంటాయి. ఈ సమయంలో తగినంత తేమ ఉండేలా చూడాలి. నేల స్వభావాన్ని బట్టి 5–8 రోజుల వ్యవధిలో నీరు కట్టాలి.

కత్తిరింపులు: వాణిజ్యపరంగా పెంచే ఆఫ్రికన్ బంతి రకాలు ఎత్తుగా పెరిగి చాలా తక్కువగా పూలు వస్తాయి. కనుక మొక్కలు 30–40 సెం.మీ ఎత్తులో లేదా నాటిన 30–35 రోజులకు తల భాగం కత్తిరిస్తే మొక్క కింది భాగం నుంచి పక్క కొమ్మలు ఎక్కువగా వచ్చి పూల దిగుబడి పెరుగుతుంది. మొక్కలకు వచ్చిన పూలన్నీ ఒకే పరిమాణంలో ఉండి మంచి రంగు సంతరించుకోవడంతో గిరాకీ కూడా ఎక్కువగా ఉంటుంది.

సస్యరక్షణ

నారుకుళ్లు తెగులు: నేలలో తడి ఎక్కువగా ఉండి వెచ్చని వాతావరణంలో ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. మొలకెత్తిన నారు మొక్కల కాండం కుళ్లి చనిపోతాయి.దీని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కాప్టాన్ లేదా 1.5 గ్రాములు కార్బండిజమ్ కలిపిన మందు ద్రావణంతో నారు మడిచి తడిపి నివారించుకోవచ్చు.

మొగ్గ తొలిచే పురుగు: లార్వాలు పూ మొగ్గలను తొలుస్తాయి. పూమొగ్గలు విచ్చుకోవు.పూల దిగుబడి బాగా తగ్గుతుంది. దీని నివారణకు కార్బరిల్ 2 మి.లీ.లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

పేను : పెద్ద, పిల్ల పురుగులు మొక్కల పూమొగ్గల్ని ఆశించి నష్టపరుస్తాయి. వీటి నివారణకు గాను లీటరు నీటికి మలాథియాన్ 2 మి.లీ లేదా డైమిథోయేట్ 2 మి.లీ మందును 15 రోజుల వ్యవదిలో పిచికారి చేసి నివారించుకోవచ్చు.

త్రిప్స్(తామరపురుగులు): పిల్ల, తల్లి పురుగులు ఆకులు,పూల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకుల మీద తెల్లని మచ్చలు కనిపిస్తాయి. ఇవి ఆశించిన పూమొగ్గలు గోధుమ రంగుకు మారి ఎండిపోతాయి. నివారణకు గాను డైమిథోయేట్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

స్పీకర్‌కు జన్మభూమిలో పాల్గొనే అధికారమెక్కడిది..?

విలేకరుల సమావేశంలో ప్రశ్నించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సత్తెనపల్లిలో గెలిచి నరసరావుపేటలో నిర్వహిస్తున్న జన్మభూమిలో పాల్గొనే అధికారమెక్కడిదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. రాజ్యాంగ పదవిలో కొనసాగుతూ టీడీపీని గెలిపించమని, ఓటేయాలని కోరడం ఎంతవరకు సబబని అన్నారు. గతంలో అసెంబ్లీ స్పీకర్లుగా వ్యవహరించిన వారెవరూ ఈ విధంగా మాట్లాడి ఎరుగరని అన్నారు. గుంటూరు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ నరసరావుపేటలో అభివృద్ధి చేయడానికే తాను పాల్గొంటున్నట్టు స్పీకర్ చెబుతున్నారని, వాస్తవానికి ఆయన తన కుమారుడు, కుమార్తెల అభివృద్ధి అనే ఆశయంతో పనిచేస్తున్నారన్నారు. స్పీకర్ స్థాయిని దిగజార్చి వార్డు కార్యక్రమాల్లో ప్రజలు లేకపోయినా పాల్గొని టీడీపీ ఓటేయాలని కోరడం రాజ్యాంగ పదవికే అవమానమని స్పష్టంచేశారు.

2 లక్షల పెన్షన్లు ఎలా ఇస్తారు?

సీఎం చంద్రబాబునాయుడు 2 లక్షల పెన్షన్లు ఇస్తామంటున్నారని, ఎప్పుడు, ఎలా, ఎవరికి ఇస్తారో ఎవరికీ అవగాహన లేదన్నారు. ముందస్తు ఎన్నికలు వస్తే దాదాపుగా ఆగస్టు, సెప్టెంబర్‌లోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ విధంగా ఇవ్వగలదన్నారు.

టెక్నాలజీ, మార్కెటింగ్‌లకు ప్రాధాన్యం

రెండవరోజు పర్యటించిన మలేషియా యూనివర్సిటీ డిప్యూటీ ఉపకులపతి

గుంటూరు: మలేషియా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి టెక్నాలజీ, మార్కెటింగ్ లాంటి అంశాల్లో వారి సహకారం తీసుకుంటామని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ వల్లభనేని దామోదర నాయుడు చెప్పారు. మలేషియా వ్యవసాయ విశ్వ విద్యాలయంతో 2016లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం మలేషియా యూనివర్సిటీ డిప్యూటీ ఉపకులపతి డాక్టర్ డాటో ఇబ్రహీం బిన్ చౌ ఉమర్ రెండు రోజులుగా ఇక్కడి పంటలను పరిశీలిస్తున్నారు. పర్యటనలో భాగంగా గురువారం లాం గ్రామంలోని ప్రాంతీయ వ్యవసాయ క్షేత్రంలో సాగవుతున్న పత్తి, అపరాల పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ప్రయోగశాలలో పరిశోధనలు జరుగుతున్న తీరును పరిశోధనా సంచాలకుడు డాక్టర్ ఎన్,వి. నాయుడును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వీసీ దామోదర నాయుడు మాట్లాడుతూ రెండు దేశాల్లోని యూనివర్సిటీల్లో ఉన్న విద్యార్థులు పరస్పర సహకారంతో నూతన పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని నైపుణ్యాలను పెంచుకునే దిశగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. బయోటెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుడ్ టెక్నాలజీ ఉత్పత్తుల విలువ జోడించడంతో పాటు వివిధ రంగాల్లో విద్యార్థుల్లో, ఆధ్యాపకుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో మలేషియాకు పంపే విధంగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. జీవన ఎరువులు, వర్మి కంపోస్టు, నానోటెక్నాలజీని ఉపయోగించి ప్రకృతి వనరుల నుంచి రంగుల తయారీ, వరి, పత్తి, కంది పంటల్లో అధిక దిగుబడిని సాధించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని మలేషియాకు అందజేయనున్నామని వివరించారు.



కంది, పత్తి పంటలను పరిశీలిస్తున్న మలేషియా యూనివర్సిటీ డిప్యూటీ ఉపకులపతి డాక్టర్ డాటో ఇబ్రహీం బిన్ చౌ ఉమర్

ఉండవల్లి రైతులకు ప్లాట్ల పంపిణీకి రంగం సిద్ధం

తుళ్లూరురూరల్: రాజధాని నిర్మాణానికి పూలింగ్‌లో భూములు ఇచ్చిన ఉండవల్లి రైతులకు సీఆర్‌డీఏ అధికారులు ప్లాట్లను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. లేఅవుట్‌ల ప్లానింగ్‌ను రైతులకు వివరించేందుకు సీఆర్‌డీఏ ప్లానింగ్ ఆధికారులు గురువారం తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి తక్కువమంది రైతులు హాజరుకావడం గమనార్హం. పూలింగ్‌లో ఇచ్చిన చెక్కులు తీసుకోని రైతులు కొందరున్నారు. ఉండవల్లి ప్రాంతంలో రైతులు పూలింగ్‌లో భూములు ఇచ్చిన వారి సమస్యలను పరిష్కరించి తమకు ప్లాట్లు కేటాయించాలని పలుమార్లు రైతులు ఆ ప్రాంతంలో నిర్వహించిన సదస్సులను బహిష్కరించడం, ఆధికారులను ప్రశ్నించడం చేస్తుండడంతో కేసులు కూడా బనాయించారు. తుళ్లూరు కార్యాలయంలో సదస్సును నిర్వహించడానికి నిర్ణయించారు.దీనిపై రైతుల నుంచి పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

తెలుగు రాష్ట్రాల స్థాయిలో సినీపాటల పోటీలు

మాచర్ల: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ఆదివారం సినీపాటల పోటీలను రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించనున్నట్టు క్లబ్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా సాంస్కృతిక శాఖాధ్యక్షుడు డాక్టర్ కమలాసనరావు తెలిపారు. క్లబ్ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ పాటల పోటీల వివరాలను తెలిపారు. పోటీలను మాచర్లలోని మానుకొండ కల్యాణ మండపంలో 14వ తేదీన నిర్వహిస్తామని, పోటీలో పాల్గొనే గాయనీగాయకులు 14వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణ మండపంలో జరిగే ఎంపిక పోటీలకు హాజరు కావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు సాయంత్రం 6 గంటలకు ఫైనల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రథమ బహుమతిగా రూ.6 వేలు, ద్వితీయ బహుమతి రూ.5వేలు, తృతీయ బహుమతి రూ.3వేలు, ఎంపికైన ప్రతి అభ్యర్థికి రూ.500 పారితోషకం ఇస్తారన్నారు. పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని చెప్పారు. ఈ పోటీలు డాక్టర్ కమలాసనరావు ఆధ్వర్యంలో జరుగుతాయని, మరిన్ని వివరాలకు 9441065681ను సంప్రదించాలని వారు కోరారు.

యార్డులో 62,063 బస్తాల మిర్చి అమ్మకం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 61,513 బస్తాల మిర్చి రాగా, గత నిల్వలతో కలిపి 62,063 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.2,200 నుంచి రూ.9,700 వరకు ధర లభించింది. నాన్ ఏసీ ప్రత్యేక రకాలకు రూ.2,500 నుంచి రూ.13,000 వరకు ధర పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.3,000 నుంచి రూ.9,200 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.3,500 నుంచి రూ.10,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.1,000 నుంచి రూ.5,000 వరకు ధర లభించింది. యార్డులో ఇంకా 4,151 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్టు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

మది నిండుగ.. సాక్షి పండుగ

- 11వ రోజు లక్ష రూపాయల విజయ్ డిజిటల్స్ కస్టమర్‌కు చెందిన విజేత తేజస్విని
- ఉత్సాహంగా సాక్షి పండుగ సంబరాలు

గుంటూరు(ఎస్‌వీఎన్‌కాలనీ): సాక్షి పండుగ సంబరాలు రూ.లక్షల బహుమతితో రోజుకొకరి కుటుంబాల్లో ఆనందకాంతులు నింపుతున్నాయి. డిసెంబర్ 24వ తేదీ నుంచి నేటి వరకు 11 మందికి రూ.11 లక్షలు వరించాయి. మరో మూడు రోజుల్లో మరెందరినో రూ.లక్షల బహుమతులు వరించనున్నాయి. గురువారం సాక్షి పండుగ సంబరాలు 11వ రోజు లక్కీ్డ్రా విజేతలను ప్రకటించారు.

ఇన్నర్ రింగురోడ్డులోని విజయ్ డిజిటల్స్‌లో..

నగరంలోని మహాత్మాగాంధీ ఇన్నర్ రింగురోడ్డులో గల విజయ్ డిజిటల్స్ షోరూంలో డ్రా విజేతల ఎంపిక ప్రక్రియ కొనసాగింది. 10వ రోజు డ్రా విజేత జరుగుల నాగేశ్వరరావు తన చేతులుమీదుగా 11వ రోజు డ్రా విజేతను ఎంపిక చేశారు. ఇందులో విజయ్ డిజిటల్స్ కస్టమర్ సి.హెచ్.తేజస్విని బంపర్ బహుమతి రూ.లక్ష నగదు వరించింది. మహాత్మాగాంధీ ఇన్నర్ రింగు రోడ్డు విజయ్ డిజిటల్స్ మేనేజర్ దొప్పలపూడి దుర్గాప్రసాద్, షోరూం సిబ్బంది, ఇక్కడకు విచ్చేసిన పలువురు కస్టమర్‌లు డ్రాలను తీసి ఐదుగురు కన్సొలేషన్ బహుమతుల విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి, మేనేజర్ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.


బంపర్ బహుమతి డ్రా తీస్తున్న పదో డ్రా విజేత నాగేశ్వరరావు, చిత్రంలో విజయ్ డిజిటల్స్ మేనేజర్ దుర్గాప్రసాద్

11వ రోజు డ్రా విజేతలు వీరే..

బంపర్ బహుమతి సీహెచ్ తేజస్విని, మొదటి కన్సొలేషన్ బహుమతి కె.గోపి (విజయ్ డిజిటల్స్), రెండో కన్సొలేషన్ ఎ.వెంకటేశ్వర్లు (సూర్యసెమ్), మూడో కన్సొలేషన్ యు.వీరయ్య(విజయ్ డిజిటల్స్), నాలుగో కన్సొలేషన్ ఎస్.కిశోర్ (విజయ్ డిజిటల్స్), ఐదో కన్సొలేషన్ కె.రమేష్ (విజయ్ డిజిటల్స్) గెలుపొందారు.

స్పాన్సర్‌లు వీరే..

సాక్షి పండుగ సంబరాలకు ప్రధాన స్పాన్సర్‌గా విజయ్ డిజిటల్స్ వ్యవహరిస్తోంది. స్పాన్సర్‌గా విజేత సూపర్ మార్కెట్, పవర్డ్ బై గా ఆప్షన్ మొబైల్స్, కోస్పాన్సర్‌గా సరిపూడి సుజుకి, మూర్తి ఫ్యాషన్స్, కార్పొరేట్ వెంచర్స్, తాగూర్ మోడరన్ రైస్‌మిల్ వ్యవహరిస్తున్నాయి. గిఫ్ట్ స్పాన్సర్‌గా ట్రిప్లెక్స్ సోప్స్, స్మార్ట్ లైఫ్, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్ ఫ్యాషన్ ఫర్ మెన్, నిత్యం వంటనూనెలు, బాలాజీ స్వీట్స్ ఉన్నాయి.

సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు



కొనుగోలుదారుల్లో ఉత్సాహం నింపేలా సాక్షి పత్రిక యాజమాన్యం చేపట్టిన వినూత్న కార్యక్రమానికి అభినందనలు తెలుపుకుంటున్నాను. రోజూ మాదిరిగానే విజేత సూపర్ మార్కెట్‌లో షాపింగ్ పూర్తి చేశాం. అక్కడి సిబ్బంది సాక్షి పండుగ సంబరాలు కూపన్ ఇచ్చి వివరాలు రాసి డ్రాప్‌బాక్స్‌లో వేయమన్నారు. వారు కోరినట్లే చేశాం. ఊహించని విధంగా రూ.లక్ష బహుమతి వరించింది.

జె.నాగేశ్వరరావు, 10వ రోజు రూ.లక్ష బహుమతి విజేత

కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన



గుంటూరులో ప్రవేశపెట్టిన సాక్షి పండుగ సంబరాలకు విశేష ప్రజాదరణ లభిస్తోంది. ఇందులో భాగస్వామ్యులమైన విజయ్ డిజిటల్స్‌కు కస్టమర్‌ల తాకిడి పెరిగింది. వారి ఆసక్తి, అంచనాలకు తగ్గట్టుగా కొనుగోళ్లు చేపట్టడంతోపాటు బహుమతులు గెలుపొందడం శుభపరిణామం. డ్రా ప్రక్రియ ఎంతో పారదర్శకంగా జరుగుతోంది.

దొప్పలపూడి దుర్గాప్రసాద్, మేనేజర్ విజయ్ డిజిటల్స్ ఇన్నర్‌రింగురోడ్డు షోరూం

క్రికెట్ పోటీల్లో రాష్ట్ర వర్సిటీల సత్తా

కృష్ణా, ఏఎన్‌యూ జట్ల విజయకేతనం

విశాఖ స్పోర్ట్స్: సౌత్‌జోన్ అంతర్ వర్సిటీల మెన్ క్రికెట్ టోర్నీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీ జట్లు విజయం సాధించాయి. ఏయూ ఆధ్వర్యంలో ఐదు వేదికల్లో జరుగుతున్న ఈ పోటీల్లో రెండో రోజు పలువురు ఆటగాళ్లు సెంచరీలు నమోదు చేసి జట్లను విజయతీరాలకు చేర్చారు. ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ, స్విమ్స్ జట్లు పరాజయం పాలవగా... కృష్ణా, నన్నయ్య, విక్రమ్ సింహపురి, నాగార్జున యూనివర్సిటీ జట్లు విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకున్నాయి. పోటీల్లో –భరత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ జట్టు 60 పరుగుల తేడాతో ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీపై విజయం సాధించింది. కృష్ణా యూనివర్సిటీ 194 పరుగుల తేడాతో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీపై గెలుపొందింది. నాగార్జున యూనివర్సిటీ 167 పరుగుల తేడాతో తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీపై విజయం సాధించింది.

నేడు సీఆర్ కళాశాలలో తైక్వాండో పోటీలు

నాదెండ్ల: గణపవరం సీఆర్ కళాశాలలో శుక్రవారం ఏఎన్‌యూ అంతర్ కళాశాలల తైక్వాండో పోటీలు నిర్వహిస్తున్నట్టు పోటీల కన్వీనర్ డాక్టర్ ఎం.బుజ్జిబాబు గురువారం తెలిపారు. పోటీలకు సుమారు 70 మంది క్రీడాకారులు హాజరవుతారన్నాని వెల్లడించారు. పోటీలను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వేణుగోపాల్ ప్రారంభిస్తారన్నారు.

నీళ్ల చెంబుకు అంత్యక్రియలు



కర్లపాలెం: బహిరంగ మలవిసర్జన చేయవద్దంటూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు కర్లపాలెం పంచాయతీ సిబ్బంది వినూత్న ప్రయత్నం చేశారు. గురువారం నీళ్ల చెంబు దిష్టి బొమ్మకు పాడెకట్టి పంచాయతీ కార్యాలయం నుంచి కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఐలాండ్ సెంటర్‌లో విద్యార్థులు చేయి చేయి పట్టుకుని మానవహారం నిర్వహించారు. పాడెకట్టి తీసుకొచ్చిన నీళ్ల చెంబు దిష్టిబొమ్మకు పంచాయతీ కార్యదర్శి పులుగు రాంబాబురెడ్డి అంత్యక్రియలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో అన్ని గృహాలకు దొడ్లు నిర్మిస్తున్నామని, ఇక నుంచి గ్రామస్తులెవ్వరూ బహిరంగ మలవిసర్జన చేయవద్దని కోరారు.

ప్రజా సంకల్ప యాత్ర

ఆశీర్వచనం


కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..


ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు


జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా


కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా


అన్నతో కరచాలనం చేయాలని..


ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు


ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..


నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..


అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు


అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..


ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

నవ వసంతం


ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు


అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే


పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం


పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట


దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..



'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం